# బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట

ఆరవ పాఠము

## పరిస్థితుల దృష్టికోణము: మన లక్ష్యమును అన్వేషించుట

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2012 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన, థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుంచి వ్రాతమూలకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహాయిస్తే, పునఃర్ముద్రింపబడకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపింపబడిన థర్డ్ మిలీనియం పరిచర్యలు ఒక లాభాపేక్షలేని క్రైస్తవ వ్యవస్థగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను సమకూర్చు నిమిత్తము ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

వర్తమాన కాలములో హితమైన, లేఖనానుసారమైన క్రైస్తవ నాయకత్వ శిక్షణ కొరకు ఇతోధికంగా అధికమవుతున్న విశ్వవ్యాప్త అవసరతకు ప్రతిస్పందనగా, మేము తేలికగా ఉపయోగించడానికి వీలైన, దాతల పోషణతో, బహుముఖ ప్రసార మాధ్యమముల ద్వారా ప్రయోగింపబడగల వేదపాఠ అధ్యయన శాల పాఠ్య క్రమమును ఐదు ప్రధాన భాషలలో (ఇంగ్లీష్, స్పానిష్, రష్యన్, మాండరిన్ చైనీస్, మరియు అరబిక్) సిద్ధం చేస్తున్నాము మరియు ఇది అత్యావశ్యకమైయున్నవారికి, ప్రాథమికంగా సంప్రదాయిక విద్యనభ్యసించడానికి అందుబాటులేని, లేదా ఆర్థికంగా భరించలేని క్రైస్తవ నాయకులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాము. పాఠములన్నియు రచింపబడినవి, రూపొందింపబడినవి, మరియు సంస్థలోపలే సిద్ధంచేయబడుతున్నవి, మరియు శైలి మరియు నాణ్యతలో హిస్టరీ ఛానల్©లో ప్రసారమగువాటి వలెనున్నవి. క్రైస్తవ నాయకులకు శిక్షణ నిచ్చుటకు ఈ అసమానమైన, ఖర్చుకు తగిన ఫలితమునిచ్చు పద్ధతి చాలా కార్యసార్ధకమైనదై యున్నదని ప్రపంచమందంతటను రుజువయ్యింది. విద్య మరియు సజీవ వ్యంగ్య చిత్రముల ఉపయోగములో ప్రయోజనపడు విశిష్టమైన వీడియో చిత్రముల ఉత్పత్తి విషయంలో మేము టెల్లి అవార్డ్స్ గెలుచుకున్నాము, మరియు మా పాఠ్య క్రమము ప్రస్తుతము 192 కంటే ఎక్కువ దేశాలలో ప్రయోగింపబడుతుంది. థర్డ్ మిలీనియం పరిచర్యల యొక్క సాహిత్యం మొదలగు వస్తువులైన డీవీడీ, ముద్రణ, ఇంటర్నెట్, ఉపగ్రహ దూరదర్శిని ప్రసారములు, మరియు రేడియో మరియు దూరదర్శిని ప్రసారముల రూపంలో వాడబడుతున్నవి.

ఈ పరిచర్యలను గూర్చి మరియు మీరు మాతో కలసి ఎలా పరిచర్య చేయవచ్చునో తెలిసికొనగోరుచున్నట్లయితే, అదనపు సమాచారం కొరకు http://thirdmill.org ను సందర్శించండి.

# విషయ సూచిక


ఉపోద్ఘాతం ........ 1

రాజ్యము యొక్క పరిస్థితులు ........ 2

**రాజ్యము యొక్క ప్రాముఖ్యత ........ 3**

ధన్యవచనములు ........ 4

పరలోక ప్రార్థన ........ 5

భూసంబంధమైన అవసరతలు ........ 6

**రాజ్యములోని భాగములు ........ 7**

రాజు ........ 7

ప్రజలు ........ 9

నిబంధనలు ........ 11

**రాజ్యము యొక్క పురోగమనము ........ 12**

ఆరంభ సమాధానము ........ 13

తిరుగుబాటు ........ 14

అంతిమ సమాధానము ........ 15

రాజ్యములో జీవితము ........ 16

**దేవుని మహిమపరచుట ........ 17**

దేవుని మహిమ ........ 17

దేవుని మహిమపరచుట ........ 19

**దేవుని ఆస్వాదించుట ........ 21**

మానవాళి యొక్క భూమిక ........ 21

ధర్మశాస్త్రము యొక్క భూమిక ........ 22

రాజ్యము యొక్క పథకము ........ 25

**సాంస్కృతిక ఆజ్ఞ ........ 25**

నిర్వచనం ........ 25

సృష్టి శాసనాలు ........ 26

అనువర్తనములు ........ 28

**గొప్ప ఆజ్ఞ ........ 32**

నిర్వచనం ........ 32

అంతర్భావములు ........ 33





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సాంస్కృతిక ఆజ్ఞ........................................................................................... 34
**ముగింపు .......................................................................................................37**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట

ఆరవ పాఠము

పరిస్థితుల దృష్టికోణము: మన లక్ష్యమును అన్వేషించుట

## ఉపోద్ఘాతం

మా సంఘ విశ్వాసి అయిన ఒక యౌవ్వన సాకర్ ఆటగాడు వ్రాసిన ఒక వ్యాసము ఈ మధ్యన స్థానిక దినపత్రికలో ముద్రించబడింది. ఆ వ్యాసములో అతడు సాకర్ ను — లేక ప్రపంచవ్యాప్తంగా సుపరిచితమైన "ఫుట్బాల్"ను — కేవలం కొన్ని గోల్స్ లేక లక్ష్యములు కలిగియున్న సుదీర్ఘమైన ఆటగా వర్ణించాడు. ఒక ఆదర్శవంతమైన సాకర్ ఆట సాధారణంగా ఒకటి నుండి సున్నా గోల్స్ తో ముగుస్తుంది అని కూడా అతడు చెప్పాడు.

సరే, కొంత వరకు, నైతికమైన క్రైస్తవ జీవనము కూడా ఒక ఆదర్శవంతమైన సాకర్ ఆటను పోలియున్నది. అంతిమ విశ్లేషణలో, మనమంతా ఏక వైభవమానమైన లక్ష్యమును అన్వేషించుచున్నాము — ఆ లక్ష్యము దేవుని రాజ్యము యొక్క అంతిమ విజయమైయున్నది. అయితే ఈ లక్ష్యమును మనము వెంటనే చేరలేము. వాస్తవానికి, దేవుని ప్రజలు ఈ లక్ష్యము కొరకు అనేక వేల సంవత్సరములుగా ప్రయాసపడుచున్నారు, మరియు ఇప్పటికీ మనము ఆ లక్ష్యమును చేరుకోవలసియున్నది. ఏదిఏమైనా, మన ఆలోచనలు, మాటలు, క్రియలు అన్నీ దేవుని రాజ్యము యొక్క విజయము ద్వారా దేవుని మహిమపరచు లక్ష్యమును చేధించుటకు పాటుపడాలి.

*బైబిలానుసారమైన నిర్ణయాలను తీసుకొనుట* అను మన పాఠ్య క్రమములో ఇది ఆరవ పాఠము, మరియు దీనికి "పరిస్థితుల దృష్టికోణము: మన లక్ష్యమును అన్వేషించుట" అను శీర్షికనిచ్చాము. ఈ పాఠములో, దేవుడు మనముందు ఉంచిన ప్రాముఖ్యమైన లక్ష్యమును, అనగా ఆయన రాజ్యము పరలోకము నుండి భూమియందంతటా వ్యాపించుచుండగా ఆ రాజ్యము యొక్క సఫలత మరియు విజయమును అన్వేషించుచున్నాము.

నైతిక వివేచనలో ఒక వ్యక్తి ఒక పరిస్థితికి దేవుని వాక్యమును అనువర్తించుట భాగమైయుంటుంది అని ఈ పాఠములన్నిటిలో మనము ఉద్ఘాటించాము. ఒక నైతిక ప్రశ్నలో మనము పరిగణించవలసిన మూడు ప్రాముఖ్యమైన విషయములు ఉన్నాయను వాస్తవమును ఈ సారాంశము ఉద్ఘాటిస్తుంది, అవి దేవుని వాక్యము, పరిస్థితి, మరియు నిర్ణయము తీసుకొను వ్యక్తి.

నైతిక వివేచనలోని ఈ మూడు విషయములు నైతిక సమస్యలను పరిష్కరించుటకు మనము ఉపయోగించు మూడు దృష్టికోణములకు అనుగుణంగా ఉండాలి: దేవుడు బయలుపరచిన ప్రమాణముల మీద



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దృష్టిపెట్టు నిర్ణాయక దృష్టికోణము; పరిస్థితులు మరియు సందర్భముల మీద దృష్టిపెట్టు పరిస్థితుల దృష్టికోణము; మరియు మానవుల మీద దృష్టిపెట్టు అస్తిత్వ దృష్టికోణము.

మునుపటి పాఠములో మనము మన పరిస్థితిలోని వాస్తవములను అర్థము చేసుకోవలసిన ప్రాముఖ్యతను ఉద్ఘాటించుట ద్వారా క్రైస్తవ నీతిశాస్త్రము పట్ల పరిస్థితుల దృష్టికోణమును పరిచయం చేశాము. అంతేగాక, నీతిశాస్త్రములో రెండు రకముల వాస్తవములు విశేషమైన భూమికను పోషిస్తాయని కూడా మనము చూశాము: మనము సాధించాలని ప్రయత్నించు లక్ష్యములు, మరియు ఆ లక్ష్యములను సాధించుటకు మనము ఉపయోగించు మాధ్యమాలు. ఈ పాఠములో, మనము పరిస్థితుల పరిగణలలో ఒకదాని వైపుకు మన దృష్టిని మళ్లించుచున్నాము: క్రైస్తవ నీతిశాస్త్రము యొక్క లక్ష్యములు. విశేషముగా, క్రైస్తవ నీతిశాస్త్రము యొక్క ఉన్నతమైన లేక అంతిమ లక్ష్యముగా దేవుని రాజ్యము మీద దృష్టిపెడదాము.

మన పాఠం మూడు ప్రధానమైన భాగములుగా విభాగించబడుతుంది. మొదటిగా, దేవుని రాజ్యము అంటే ఏమిటి మరియు చరిత్రలో అది ఎలా బయలుపరచబడుతుంది? వంటి ప్రశ్నలకు జవాబిస్తూ మనము దేవుని రాజ్యము యొక్క పరిస్థితులను విశదీకరిద్దాము. రెండవదిగా, దేవుని రాజ్యములో మన వ్యక్తిగత అనుభవాల మీద దృష్టిపెడుతూ, దేవుడు మన ముందుంచిన సామాన్య లక్ష్యముల దృష్ట్యా వాటిని మూల్యాంకనం చేయుట ద్వారా రాజ్యములో జీవితమును మనము పరిగణిద్దాము. మరియు మూడవదిగా, రాజ్యము యొక్క ప్రాముఖ్యమైన లక్ష్యమును సాధించుటకు మాధ్యమాలుగా దేవుడు నియమించిన విశేషమైన మరియు త్వరిత లక్ష్యములను కొన్నింటిని చూచుట ద్వారా, మనము రాజ్యము కొరకు పథకమును వర్ణిద్దాము. దేవుని రాజ్యము యొక్క పరిస్థితులను చూస్తూ ఆరంభిద్దాము.

## రాజ్యము యొక్క పరిస్థితులు

రాజ్యము యొక్క పరిస్థితులలోని మూడు విషయములను మనము చర్చిద్దాము. మొదటిగా, దేవుని రాజ్యము యొక్క ప్రాముఖ్యతను వివరించి, దేవుని రాజ్యము క్రైస్తవ నీతిశాస్త్రమునకు అంతిమ లక్ష్యమైయున్నది అని చెప్పుట ఎందుకు సబబో చూద్దాము. రెండవదిగా, రాజ్యములోని భాగములను, అనగా దేవుని పరిపాలనలోని ముఖ్య భాగములను గుర్తిద్దాము. మరియు మూడవదిగా, రాజ్యము యొక్క పురోగమనమును, అనగా చరిత్రలో అది పురోగమనము చెందిన విధానములను విశదీకరిద్దాము. దేవుని రాజ్యము యొక్క ప్రాముఖ్యతను ముందుగా చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## రాజ్యము యొక్క ప్రాముఖ్యత

మునుపటి పాఠములలో మనము ప్రస్తావించినట్లు, నైతిక వివేచనలో ఎల్లప్పుడు సరియైన లక్ష్యము మనస్సులో ఉంటుంది. మరియు మనము మరలా మరలా చెప్పినట్లు, నీతిశాస్త్రము యొక్క ఉన్నతమైన లక్ష్యము దేవుని మహిమపరచుట అయ్యున్నది. అయితే దేవుని మహిమ ఆయన రాజత్వము మరియు ఆయన రాజ్యములో కనుపరచబడుతుంది అని కూడా మనము గ్రహించాలి.

ఆదికాండము మొదలుకొని ప్రకటన గ్రంథము వరకు, దేవుడు సర్వసృష్టికి రాజైయున్నాడు అని లేఖనము బయలుపరుస్తుంది. మరియు క్రీస్తు పరిపాలన ద్వారా దేవుని రాజత్వమును కనుపరచుట చరిత్ర యొక్క అంతిమ లక్ష్యమైయున్నది అని అది బోధిస్తుంది. ఈ భావనలో, దేవుని రాజ్యము బైబిలంతటిలో ఎక్కువగా కనిపించు వృత్తాంతమైయున్నది అని మనము ఆలోచించవచ్చు.

క్రీస్తునందు ఆయన రాజ్య స్థాపన మరియు విజయము ద్వారా దేవుడు బహుగా మహిమపరచబడతాడు అని లేఖనము బోధిస్తుంది. అనగా, సర్వప్రాణులు ఆయనను సర్వోన్నతమైన సృష్టికర్తగా, అందరికీ రాజుగా గుర్తించినప్పుడు ఆయన ఉన్నతమైన ఘనతను పొందుతాడు. 1 తిమోతి 1:17లో పౌలు మహిమను చెల్లించినప్పుడు చరిత్ర యొక్క ఈ అంతిమ ముగింపును మనస్సులో కలిగియుండినాడు:

> సకల యుగములలో రాజైయుండి అక్షయుడును అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు యుగయుగములు కలుగును గాక. ఆమేన్ (1 తిమోతి 1:17).

కాబట్టి, దేవుని మహిమ నీతిశాస్త్రమునకు ఉన్నతమైన లక్ష్యమైయున్నది అని మనము మాట్లాడినప్పుడు, దేవుని రాజ్యము కూడా నీతిశాస్త్రమునకు ఉన్నతమైన లక్ష్యమైయున్నది అని తెలియజేయుచున్నాము. ఇప్పుడు, క్రైస్తవ నీతిశాస్త్రము యొక్క లక్ష్యముగా దేవుని రాజ్యమును గూర్చి లేఖనములు అనేక విషయములను తెలియజేస్తాయి. అయితే ఈ అంశమును పరిచయం చేయుటకు, మత్తయి 5-7లోని కొండమీద ప్రసంగములో యేసు దేవుని రాజ్యమును గూర్చి మాట్లాడిన విధానముల మీద మనము దృష్టిపెడదాము.

కొండమీద ప్రసంగములో యేసు నీతిశాస్త్రము యొక్క లక్ష్యముగా దేవుని రాజ్యమును గూర్చి మాట్లాడిన మూడు విభిన్నమైన సందర్భములను మనము పరిగణిద్దాము. మొదటిగా, ప్రసంగము యొక్క ఆరంభములోని ధన్యవచనములలో దేవుని రాజ్యమును గూర్చిన చర్చను మనము చూద్దాము. రెండవదిగా, మనము ప్రభువు ప్రార్థనను లేక పరలోక ప్రార్థనను చూద్దాము. మరియు మూడవదిగా, భూసంబంధమైన అవసరతలను గూర్చి యేసు చేసిన బోధనల మీద దృష్టిపెడదాము. ఈ భాగములన్నిటిలో, దేవుని రాజ్యము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మన జీవితములకు ముఖ్య ప్రాధాన్యతగా ఉండాలని యేసు సూచించాడు. మత్తయి 5:3-12లోని ధన్య వచనములతో ఆరంభిద్దాము.

## ధన్యవచనములు

ధన్యవచనము అనగా ధన్యతను గూర్చిన వ్యాఖ్యయైయున్నది. ఇదే విధముగా, మత్తయి 5:3-12లోని యేసు వ్యాఖ్యలను "ధన్యవచనములు" అని పిలుస్తారు, ఎందుకంటే అవి "ధన్యులు" అను పదముతో ముగుస్తాయి. ఈ ధన్యవచనములు దేవుడు దీవించు అనేక విషయములను తెలియజేస్తాయి.

మన నీతిశాస్త్ర అధ్యయనమునకు ధన్యతలను గూర్చి యేసు చేసిన బోధనలు ప్రాముఖ్యమైయున్నవి, ఎందుకంటే, క్రైస్తవ నీతిశాస్త్రమును మనము ఈ విధముగా నిర్వచించామని మీకు గుర్తుండే ఉంటుంది:

> మానవ వ్యక్తిత్వములు, క్రియలు మరియు క్రియలలో ఏవి దేవుని ఆశీర్వాదములను పొందుతాయి మరియు ఏవి పొందవు అని నిర్ధారించు మాధ్యమముగా పరిగణించబడు వేదాంతశాస్త్రము.

ఈ నిర్వచనము ప్రకారం, దేవుడు దీవించు ప్రతిది నైతికముగా మంచిది మరియు సరియైనదైయున్నది. కాబట్టి, ధన్యవచనముల ద్వారా, నైతికముగా జీవించమని ప్రజలను ప్రోత్సహిస్తూ యేసు తన ప్రసంగమును ఆరంభించాడు. మరియు ప్రాముఖ్యముగా, ఆయన ఆశీర్వాదములను మరియు నీతిశాస్త్రమును దేవుని రాజ్యము దృష్ట్యా వర్ణించాడు. దీనిని గూర్చి స్పష్టమైన ఉదాహరణలలో కొన్నింటిని పరిగణించండి:

- మత్తయి 5:3లో, "పరలోకరాజ్యము వారిది" అను దీవెన ఉన్నది. ఇదే దీవెన 10వ వచనములో కూడా పునరావృతమవుతుంది. ఇక్కడ మత్తయి "పరలోక రాజ్యము" అను పదమును ఉపయోగించినప్పటికీ, ఈ పదము మత్తయి సువార్తలో విశేషముగా ఉపయోగించబడింది అని, మరియు దీని అర్థము "దేవుని రాజ్యమైయున్నది" అని అనేకమంది పండితులు గుర్తించారు.
- 5వ వచనములో "భూలోకమును స్వతంత్రించుకొందురు" అను ఆశీర్వాదము ఉన్నది. ఇది కూడా రాజ్య దీవెన అయ్యున్నది ఎందుకంటే, ఆయన రాజ్యము పూర్ణతలో వచ్చినప్పుడు ఆసన్నమగు క్రొత్త భూమిని గూర్చి ఇది మాట్లాడుతుంది.
- మరియు 9వ వచనములో, "వారు దేవుని కుమారులనబడుదురు" అనునది దీవెన అయ్యున్నది. ధన్యతను గూర్చిన ఈ వ్యాఖ్య కూడా రాజత్వము మరియు దేవుని రాజ్యమును సూచిస్తుంది. బైబిలు దినములలో, మానవ రాజులను వారి ప్రజలు "తండ్రి" అని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> పిలచేవారు. లేఖనముల విషయములో కూడా ఇదే వాస్తవమైయున్నది; దేవుడు కూడా చాలాసార్లు మన తండ్రి అని పిలువబడతాడు ఎందుకంటే ఆయన మన రాజరిక తండ్రి అయ్యున్నాడు. కాబట్టి, ఈ వచనములో దేవుడు మన రాజరిక తండ్రి అని, ఆయన దీవించబడిన పిల్లల యొక్క ప్రేమగల తండ్రి అని యేసు బోధించాడు.

ఏదో ఒక విధముగా, యేసు ప్రస్తావించిన ఈ ధన్యతలలో ప్రతిది దేవుని రాజ్యము అను అంశమునకు దగ్గర సంబంధము కలిగినదిగా ఉన్నది. మరియు తన శ్రోతలు నైతికముగా జీవించునట్లు వారిని పురికొల్పుటకు దేవుని రాజ్యము యొక్క దీవెనలను యేసు బహుమతిగా లేక లక్ష్యముగా వారి ముందుంచాడు. క్రైస్తవ నీతిశాస్త్రమునకు దేవుని రాజ్యము ముఖ్యమైన దృష్టిగా ఉన్నదని ఆయన తెలియజేశాడు.

## పరలోక ప్రార్థన

ధన్య వచనములతో పాటు, మత్తయి 6:9-13లో ఉన్న పరలోక ప్రార్థన కూడా నీతిశాస్త్రమునకు లక్ష్యముగా దేవుని రాజ్యము మీద దృష్టిపెడుతుంది. మత్తయి 6:9-10లో పరలోక ప్రార్థన యొక్క ఆరంభమును వినండి:

> పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడుగాక, నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక (మత్తయి 6:9-10).

ఈ నాలుగు వ్యాఖ్యలకు రాజ్య దృష్టి ఉన్నది.

"పరలోకమందున్న మా తండ్రీ" అను మాటలో, దేవుడు మన తండ్రిగా గుర్తించబడినాడు, అయితే ఆయన పరలోకమందున్న తండ్రీ అని విశేషముగా వర్ణించబడిన విధానమును గమనించండి. బైబిలు అంతటిలో పరలోకము యొక్క చిత్రము ఒకే విధముగా ఉన్నది: అది దేవుని సింహాసనమున్న స్థలమైయున్నది. కాబట్టి, "పరలోకమందున్న మా తండ్రీ" అని ప్రార్థించమని యేసు శిష్యులకు చెప్పినప్పుడు, వారి రాజరిక తండ్రిగా, పరలోకమందు ఆసీనుడైయున్న దైవిక రాజుగా, ఆయన రాజ్యమునకు గొప్ప తండ్రిగా వారు తండ్రికి ప్రార్థించాలని ఆయన కోరాడు.

మొదటి విజ్ఞాపనయైన, "నీ నామము పరిశుద్ధపరచబడుగాక"లో దేవుని నామమును గౌరవించమని యేసు శిష్యులను హెచ్చరించాడు. లేఖనము తరచుగా దేవుని నామమును ఆయన వ్యక్తిత్వము మరియు అధికారముతో సమానముగా చూపుతుంది. పరలోక ప్రార్థన నేపథ్యములో, ఇది ఆయన యొక్క అసమానమైన రాజరిక అధికారము కారణంగా సర్వజీవులు దేవునికి నమస్కరిస్తాయి అను విజ్ఞాపన అయ్యున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రెండవ విజ్ఞాపన అయిన, “నీ రాజ్యము వచ్చు గాక”లో, భూమి మీద దేవుని రాజ్యము నెరవేర్చబడునట్లు ప్రార్థించమని యేసు తన శిష్యులకు ఉపదేశించుచున్నాడు. ఇది దేవుడు తన పరలోక రాజ్యమును భూమి మీదికి వ్యాపింపజేయుచున్నాడు అను బోధనకు అనుగుణంగా ఉన్నది.

మూడవ విజ్ఞాపన అయిన, “నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరునుగాక”లో, పరలోకములో ఉన్న సర్వజీవులు దేవుని చిత్తమునకు విధేయతను చూపుతాయని యేసు సూచించాడు. భూమి మీద ఉన్న జీవులన్నీ కూడా ఇదే విధముగా తమ దైవికమైన రాజుకు విధేయత చూపునట్లు ప్రార్థించమని యేసు ఉపదేశించాడు. కాబట్టి, క్రైస్తవ నీతిశాస్త్రములో యేసు దేవుని రాజ్యమునకు ఉన్నతమైన ప్రాధాన్యత ఇచ్చాడు అని మనము మరొకసారి చూస్తాము.

## భూసంబంధమైన అవసరతలు

ఇప్పటి వరకు మనము ధన్యవచనములను మరియు పరలోక ప్రార్థనను చూశాము కాబట్టి, ఇప్పుడు భూసంబంధమైన అవసరతలను గూర్చి యేసు చేయు బోధనలను చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము. ఈ వాక్యభాగము మత్తయి 6:25-34లో కనిపిస్తుంది.

ప్రతి వ్యక్తికి ఆహారము మరియు వస్త్రములు వంటి భూసంబంధమైన అవసరతలు ఉంటాయి. అయితే ఈ విషయముల కొరకు మనము చింతించకూడదు అని యేసు బోధించాడు. బదులుగా, మనము దేవుని రాజ్యము మీద దృష్టిపెట్టాలి. మత్తయి 6:31-33లో యేసు పలికిన మాటలను వినండి:

> కాబట్టి— ఏమి తిందుమో యేమి త్రాగుదుమో యేమి ధరించుకొందుమో అని చింతింపకుడి; ... ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును (మత్తయి 6:31-33).

ఆహారము మరియు వస్త్రముల వంటి భూసంబంధమైన అవసరతల మీద సరియైన దృష్టిపెట్టుట తప్పేమీ కాదు. అయితే దేవుని రాజ్యమును వెదకుట క్రీస్తు అనుచరులముగా మనము కలిగియున్న అనేక లక్ష్యములలో ఒకటి మాత్రమే కాదు అని యేసు స్పష్టము చేశాడు. మనము జీవితములో కలిగియున్న లక్ష్యములన్నిటిలో, భూమి మీద ఆయన రాజ్యము యొక్క జయము ద్వారా దేవుని మహిమపరచుట మన మొదటి లేక ప్రాథమిక ఆలోచన అయ్యుండాలి.

కాబట్టి, కొండ మీద ప్రసంగములోని అనేక సందర్భాలలో, క్రైస్తవ జీవితము యొక్క అంతిమ లక్ష్యము, మనము పాటుపడుచున్న అతి గొప్ప గమ్యము, ఆయన రాజ్యము యొక్క విజయము ద్వారా దేవుని మహిమపరచుట అని యేసు చాలా స్పష్టముగా మాట్లాడాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

క్రైస్తవ నీతిశాస్త్రమునకు లక్ష్యముగా దేవుని రాజ్యము యొక్క ప్రాముఖ్యతను చూశాము కాబట్టి, దానిలోని ప్రాముఖ్యమైన విషయములను కనుగొనుటకు మనము రాజ్యములోని భాగములను పరీక్షించవలసియున్నది.

## రాజ్యములోని భాగములు

దేవుని రాజ్యమును వర్ణించుటకు అనేక మార్గములు ఉన్నాయి, కాని మనము రాజ్యములో మూడు ముఖ్య భాగములను గూర్చి మాత్రమే మాట్లాడదాము. మొదటిగా, మనము రాజు యొక్క భూమికను గూర్చి మాట్లాడదాము. రెండవదిగా, మనము రాజ్యములోని ప్రజలు లేక పౌరులను చూద్దాము. మరియు మూడవదిగా, రాజు మరియు ఆయన ప్రజల మధ్య ఉన్న అనుబంధమును నిర్వహించు నిబంధనలను మనము చూద్దాము. రాజ్యములో రాజు యొక్క భూమికను చూస్తూ ఆరంభిద్దాము.

### రాజు

మనలో చాలామందిమి మానవ రాజు యొక్క అధికారము క్రింద ఏనాడూ జీవించలేదు కాబట్టి, దేవుడు తన రాజ్యమునకు పాలకుడు అయ్యున్నాడు అను విషయము యొక్క అర్థమును గ్రహించుట ఆధునిక ప్రజలమైన మనకు చాలాసార్లు కష్టమవుతుంది. అయితే ప్రాచీన బైబిలు ప్రపంచములో, ప్రజలు రాజులు మరియు రాజ్యములను గూర్చి సుపరిచితులైయుండేవారు. ఆ దినములలో రాజులు తమ దేశ పౌరుల పట్ల తాము కలిగియుండిన బాధ్యతలను నెరవేర్చవలసి వచ్చేది. వారు ప్రజలను భద్రపరచి, వారి కొరకు సమకూర్చి, వారితో దయతో వ్యవహరించవలసి వచ్చేది. రాజులకు కూడా పన్ను వసూలు చేయుటకు, సైన్యములను సిద్ధపరచుటకు, మరియు జీవితములోని అనేక విషయములను నియంత్రించుటకు చట్టబద్ధమైన అధికారము ఉండేది. మంచి రాజులు తమ ప్రజల ప్రయోజనము కొరకు జ్ఞానముతో పాలించేవారు. ఇతర దేశ అధికారముల నుండి, అదే విధముగా స్వాభావిక మరియు అంతర్గత సమస్యల నుండి వారిని భద్రపరచుటకు రాజులు కష్టపడి పని చేసేవారు.

బైబిలులో, దేవుడు చాలాసార్లు సర్వసృష్టికి ప్రభువుగా, లేక సర్వోన్నతమైన చక్రవర్తిగా కనుపరచబడ్డాడు. మరియు భూలోక రాజులందరు, భూమి మీద నివసించుచు పరలోకమందున్న తమ అధికారికి కప్పము చెల్లించు సామంతులుగా, లేక సేవక రాజులుగా పరిగణించబడేవారు. ఉదాహరణకు కీర్తనలు. 103:19లో మనము ఈ మాటలను చదువుతాము:

> యెహోవా ఆకాశమందు తన సింహాసనమును స్థిరపరచియున్నాడు. ఆయన అన్నిటిమీద రాజ్యపరిపాలన చేయుచున్నాడు (కీర్తనలు 103:19).

మరియు కీర్తనలు 47:9 ఇలా ప్రకటిస్తుంది:

> జనముల ప్రధానులు అబ్రాహాముయొక్క దేవునికి జనులై కూడుకొనియున్నారు (కీర్తనలు 47:9).

అందరికీ రాజుగా దేవుని యొక్క సర్వోన్నత పరిపాలన బైబిలు అంతటా కనిపించు ఒక ప్రధానమైన అంశమైయున్నది.

సృష్టికర్తగా, దేవుడు దేశములన్నిటికి రాజుగా ఉన్నప్పటికీ, పాత నిబంధనలో ఇశ్రాయేలుమీద మరియు క్రొత్త నిబంధనలో సంఘము మీద ఆయన విశేషమైన రీతిగా రాజైయున్నాడు అని కూడా లేఖనములు బోధిస్తాయి. వాస్తవానికి, దేవుడు ఇశ్రాయేలు మీద దావీదు సింహాసనమును స్థిరపరచిన తరువాత, దావీదు సింహాసనము స్వయంగా దేవుని అధికారమునకు మరియు శక్తికి ప్రాతినిధ్యం వహించింది. 1 దిన. 29:23 ఇశ్రాయేలు యొక్క మానవ రాజును గూర్చి మాట్లాడు విధానమును గూర్చి వినండి:

> అప్పుడు సొలొమోను తన తండ్రియైన దావీదునకు మారుగా యెహోవా సింహాసనమందు రాజుగా కూర్చుండి వర్ధిల్లుచుండెను (1 దిన. 29:23).

దావీదు మరియు సొలొమోను ఇరువురు యెరూషలేములో ఉన్న *యెహోవా సింహాసనమందు రాజుగా కూర్చుండిన* విధానమును గమనించండి. సింహాసనము అప్పటికీ దేవునికి చెందినదైయుండెను కాబట్టి, ఇశ్రాయేలు యొక్క మానవ రాజులు దాని మీద కేవలం సామంతలుగా మాత్రమే కూర్చొనిరి.

తన దినములలో కూడా ఇదే జరిగినది అని మత్తయి 5:34-35లో యేసు నిర్ధారించాడు. ఒట్టుపెట్టుకొనుటను గూర్చి ఇవ్వబడిన ఉపదేశమును గూర్చి వినండి:

> ఎంతమాత్రము ఒట్టుపెట్టుకొనవద్దు; ఆకాశము తోడన వద్దు; అది దేవుని సింహాసనము, భూమి తోడన వద్దు, అది ఆయన పాదపీఠము, యెరూషలేము తోడనవద్దు; అది మహారాజు పట్టణము (మత్తయి 5:34-35).

పరలోకమందున్న తన సింహాసనము నుండి దేవుడు ఇశ్రాయేలును పాలించాడు, మరియు యెరూషలేము అప్పటికీ ఆయన రాజ్యము యొక్క భూలోక రాజధాని అయ్యుండెను.

సర్వసృష్టికి దేవుడు రాజైయున్నాడు అని మరియు విశేషమైన రీతిలో ఇశ్రాయేలు మీద మరియు సంఘము మీద రాజైయున్నాడు అని ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, ఇప్పుడు దేవుని రాజ్యములో నివసించు ప్రజలు లేక పౌరుల వైపుకు మన దృష్టిని మళ్లించవలసియున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ప్రజలు

దేవుడు సర్వసృష్టికి చక్రవర్తి అయ్యున్నాడు కాబట్టి, జీవించిన ప్రతి వ్యక్తిని ఆయన ఎల్లప్పుడూ పాలించాడు అను ఒక భావన ఉన్నది. అయితే దేవుని రాజ్యములోని ప్రజలను గూర్చి బైబిలు మాట్లాడునప్పుడు, దుష్ట మార్గములను అనుసరించు ఈ లోక ప్రజలకు భిన్నముగా అది సాధారణంగా దేవుడు తన కొరకు పిలచుకున్న ప్రజలను సంబోధిస్తుంది. పాత నిబంధన సామాన్యముగా అబ్రాహాము మరియు అతని వారసులను గూర్చి ఈవిధంగా మాట్లాడుతుంది. మరియు సంఘమును గూర్చి మాట్లాడుటకు క్రొత్త నిబంధన సాధారణంగా ఈ భాషను ఉపయోగిస్తుంది, ఎందుకంటే క్రీస్తునందు సమస్త జాతులకు చెందిన క్రైస్తవులు అబ్రాహాము కుటుంబములోనికి దత్తతుచేయబడ్డారు.

దేవుడు లోకమును సృజించినప్పుడు, ఆయన మానవాళిని తన సామంత రాజులుగా నియమించాడు. ఆయన ఆదాము హవ్వలను మరియు వారికి పుట్టబోవు పిల్లలను తన సేవక రాజులుగా సర్వసృష్టిని పాలించుటకు నియమించాడు. దేవుని రాజ్యము యొక్క సఫలత కొరకు జంతువులన్నిటిని, మరియు తమను తాము పాలించుకొనుట వారి పని అయ్యుండెను. 8వ కీర్తన 5 మరియు 6 వచనములలో దావీదు పలికిన ఈ మాటలను వినండి:

> మహిమా ప్రభావములతో [మనుష్యునికి] కిరీటము ధరింపజేసియున్నావు. నీ చేతిపనులమీద వానికి అధికారమిచ్చియున్నావు (కీర్తనలు 8:5-6).

ఆదికాండము 1వ అధ్యాయములో ఉన్న సృష్టి వృత్తాంతమును సంబోధిస్తూ, సర్వలోకమునకు మరియు దానిలో ఉన్న జీవులన్నిటికి పైన నియమించబడిన నాయకులుగా మానవాళి కిరీటమును పొందెను అని దావీదు సూచించాడు. క్లుప్తంగా, దేవుడు మానవాళిని తన సృష్టి మీద సామంత రాజులుగా నియమించాడు.

సర్వలోకము ఏదెను తోటను ప్రతిబింబించు విధముగా సిద్ధపరచుట మానవాళి యొక్క బాధ్యత అయ్యున్నది అని ఆదికాండములోనే మనము చూస్తాము. దేవుడు లోకమును సృజించినప్పుడు, సమస్తము మంచిగా ఉండెను, కాని మానవులకు నివాస యోగ్యముగా ఉండుటకు దేవుడు ఏదెను తోటను మాత్రమే నాటాడు. ఆది. 2:8-9లో మనము చదువునట్లు:

> దేవుడైన యెహోవా తూర్పున ఏదెనులో ఒక తోటవేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను. మరియు దేవుడైన యెహోవా చూపునకు రమ్యమైనదియు ఆహారమునకు మంచిదియునైన ప్రతి వృక్షమును, ఆ తోటమధ్యను జీవవృక్షమును, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును నేలనుండి మొలిపించెను (ఆది. 2:8-9).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తోట మానవుల కొరకు సిద్ధపరచబడింది మరియు మానవులతో నింపబడింది. మరియు అది లోకమంతా ఈ క్రమమును వ్యాపింపజేయుటకు సామంత రాజులుగా మానవులను నియమించుట అయ్యున్నది. ఆది. 1:28లో దీనిని స్పష్టముగా తెలియజేస్తూ మన మొదటి తల్లిదండ్రులకు దేవుడు ఈ ఉపదేశమును ఇచ్చాడు:

> మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి (ఆది. 1:28).

కాబట్టి, సర్వలోకమును ప్రజలతో నింపుట, దేవుని రాజ్య పౌరులతో దానిని నింపుట, దేవుడు ఏదెను తోటను వృద్ధి చేసిన విధముగా దానిని అభివృద్ధి చేయుట మానవాళి యొక్క బాధ్యత అయ్యుండెను అని మనము చూస్తాము.

కాబట్టి, ఆది నుండి, దేవుని రాజ్యము దాని యొక్క దృష్టి మరియు లక్ష్యము విషయములో ఆదాము లోకముపై కేంద్రితమై యుండినది. దేవుడు సర్వమానవాళిని సూటిగా పాలించాడు, మరియు సర్వలోకము ఆయన రాజ్యమైయుండాలని ఆయన ఉద్దేశించాడు. మరియు ఇది ఆదాము హవ్వల కాలము నుండి క్రీస్తుకు రెండు వేల సంవత్సరముల ముందు కాలములో నివసించిన అబ్రాహాము దినముల వరకు కొనసాగింది. దీనిని గూర్చి మనము ఆదికాండము 17:6లో చదువుతాము, అక్కడ యెహోవా అబ్రాహాముకు ఇలా వాగ్దానము చేశాడు:

> నీకు అత్యధికముగా సంతానవృద్ధి కలుగజేసి నీలోనుండి జనములు వచ్చునట్లు నియమించుదును, రాజులును నీలోనుండి వచ్చెదరు (ఆది. 17:6).

అబ్రాహాము దినములలో, దేవుడు తన దృష్టిని జాతీయస్థాయికి కుదించి, ఆయన యొక్క సార్వత్రిక లోక పరిపాలనలోనే ఆయనకు విశేషమైన రాజ్యముగా అబ్రాహాము వారసుల మీద దృష్టిపెట్టాడు. జాతీయ దృష్టి భూమి మీద దేవుని ప్రజలకు చివరి సామంత రాజైన యేసులో ముగించబడింది.

మత్తయి 27:11 వంటి అనేక చోట్ల తన రాజరికమును గూర్చి యేసు మాట్లాడాడు, అక్కడ మనము ఇలా చదువుతాము:

> యేసు అధిపతియెదుట నిలిచెను; అప్పుడు అధిపతి యూదుల రాజవు నీవేనా? అని ఆయననడుగగా యేసు అతని చూచి నీవన్నట్టే అనెను (మత్తయి 27:11).

యేసు యొక్క రాజరికములో, దేవుని రాజ్యము యొక్క గురి సంఘు కేంద్రితమైనది, అనగా సంఘము కేంద్ర బిందువు అయినది. సువార్త అంతట, ఇశ్రాయేలులోని ప్రజలు మరియు సరిహద్దులను దాటి రక్షణ అంత సఫలీకృతముగా వ్యాపించింది అంటే, దేవుని రాజ్యము యొక్క కేంద్ర బిందువు కేవలం ఒక



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేశము మాత్రమే గాక లోకమంతా వ్యాపించిన సంఘమైయ్యుంది. దేవుని రాజ్యములో ఇప్పుడు ప్రతి జాతికి చెందిన ప్రజలు భాగమైయున్నారు మరియు అది భూదిగంతముల వరకు వ్యాపించుట కొనసాగింది.

ఉదాహరణకు, ప్రకటన 5:9-10ని పరిగణించండి, అక్కడ యేసును స్తుతించు పరలోక పాటలో ఈ మాటలు ఉన్నాయి:

> నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవునికొరకు మనుష్యులనుకొని, మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి; గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్తపాట పాడుదురు (ప్రకటన 5:9-10).

రాజు మరియు ప్రజలను గూర్చి ఇప్పటి వరకు మాట్లాడాము కాబట్టి, ఇప్పుడు రాజ్యములోని మూడవ భాగమును గూర్చి మనము మాట్లాడవలసియున్నది: వారి మధ్య ఉన్న అనుబంధములను పాలించు నిబంధనలు.

## నిబంధనలు

ప్రాచీన లోకములో, తమ సామంత దేశములు మరియు వారి రాజుల మీద నిబంధనలు లేక ఒప్పందములను మోపుట ద్వారా సామంత రాజులు తమ గొప్ప సామ్రాజ్యములను పాలించారు. ఈ నిబంధనలు సామంత పట్ల ప్రభువు కలిగియుండు సద్భావనను ప్రస్తావించాయి, ప్రభువు పట్ల సామంత కలిగియున్న బాధ్యతలను తెలియజేశాయి, మరియు ఈ బాధ్యతల పట్ల చూపు విధేయత లేక అవిధేయతకు కలుగు పరిణామాలను గూర్చి వ్యాఖ్యానించాయి.

ఇదే విధముగా, బైబిలు అంతటిలో, దేవుడు నిబంధనల ద్వారా తన రాజ్యమును పాలించాడు. ఆయన నిబంధనలు తన ప్రజల పట్ల దేవుడు కలిగియున్న సద్భావనను వ్యక్తపరచాయి, దేవుని పట్ల ప్రజలకు ఉన్న బాధ్యతలను తెలియపరచాయి, మరియు ఈ బాధ్యతల పట్ల చూపు విధేయత లేక అవిధేయతకు కలుగు పరిణామాలను, ముఖ్యముగా, విధేయతకు ఆశీర్వాదములు మరియు అవిధేయతకు శాపములను వ్యాఖ్యానించాయి.

దేవుడు మరియు ఆయన ప్రజల మధ్య ఉన్న ఆరు ప్రధానమైన నిబంధనలను గూర్చి సాధారణంగా మాట్లాడవచ్చు. హోషేయ 6:7లో ఆదాముతో దేవుడు చేసిన నిబంధనను గూర్చి; ఆదికాండము 6 మరియు 9 అధ్యాయములలో నోవహుతో నిబంధన; ఆదికాండము 15 మరియు 17 అధ్యాయములలో అబ్రాహాముతో నిబంధన; నిర్గమ. 19-24 అధ్యాయములలో మోషేతో నిబంధన; 2 సమూయేలు 7 మరియు కీర్తనలు 89 మరియు 132లో దావీదుతో నిబంధన; మరియు లూకా 22:20 మరియు హెబ్రీ. 12:23-29 వంటి చోట్ల



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

క్రీస్తుతో చేసిన చివరి నిబంధనను గూర్చి బైబిలు మాట్లాడుతుంది. ఈ నిబంధనలు ఏనాడు కూడా ఒకదానితో ఒకటి వ్యతిరేకముగా ఉండవు. బదులుగా, దేవుని రాజ్యము చరిత్రయందంతటా వ్యాపించుచుండగా అవి ఒక క్రమ రూపములో దేవుని రాజ్యమును అమలు చేశాయి మరియు ప్రభుత్వము చేశాయి. ఆది నుండే మానవాళితో దేవుని అనుబంధము నిబంధన ద్వారా నియంత్రించబడింది. తన ప్రజలతో దేవుడు కలిగియున్న నిబంధన రూప అనుబంధము ఇశ్రాయేలు చరిత్రలో పాత నిబంధన కాలమంతటా కొనసాగింది. మరియు క్రొత్త నిబంధనలోని క్రైస్తవ విశ్వాసము కూడా క్రీస్తునందు నూతన నిబంధన దృష్ట్యా వివరించబడింది.

దేవుడు ఎల్లప్పుడూ తన రాజ్యమును తన నిబంధన ద్వారా నిర్వహించాడు అని గ్రహించుట క్రైస్తవ నీతిశాస్త్రములో ఎంతో ప్రాముఖ్యమైయున్నది, మన పాఠముల దృష్ట్యా దీనిని చూచుటకు, బైబిలు నిబంధనలు మన పరిస్థితిలోని వాస్తవములను సూచిస్తాయి — దేవుడు మన రాజైయున్నాడు మరియు మనము ఆయన రాజ్య సేవకులమైయున్నాము. అవి దేవుడు దీవించునటువంటి రాజ్య లక్ష్యములను స్థాపిస్తాయి, మరియు ఆయన దీవించు లక్ష్యములను సాధించుట కొరకు మనము ఉపయోగించవలసిన మాధ్యమాలను అవి విపులపరుస్తాయి. క్లుప్తంగా, మన గొప్ప రాజు అయిన దేవునికి మహిమను తెచ్చునట్లు మన జీవితములోని ప్రతి విషయము ఎలా పని చేయాలో అర్థము చేసుకొనుటకు దేవునితో మన నిబంధన అనుబంధము సహాయపడుతుంది.

క్రైస్తవ నీతిశాస్త్రము యొక్క లక్ష్యముగా దేవుని రాజ్యము యొక్క ప్రాముఖ్యతను మనము విశదీకరించి, రాజ్యములోని భాగములను చూశాము కాబట్టి, ఇప్పుడు రాజ్యము యొక్క చారిత్రిక పురోగమనమును, దేవుని రాజ్యము కనుపరచిన మరియు చరిత్ర అంతట కనుపరచబోవు ఆకృతులను క్లుప్తంగా చూడవలసియున్నది.

## రాజ్యము యొక్క పురోగమనము

బైబిలు వృత్తాంతమును మూడు చారిత్రిక దశలలో క్రోడీకరించుట సుదీర్ఘకాల పరంపర అయ్యున్నది: సృష్టి, పతనము, మరియు విమోచన. మరియు మనము ఇదే మౌలిక ఆకారమును అనుసరిద్దాము. అయితే మన రాజ్య ఉద్ఘాటనను ఎత్తిచూపుటకు ఈ దశలను మనము అనేక పేర్లతో పిలుద్దాము. సృష్టి దశను గూర్చి మనము రాజ్యము ఆరంభ సమాధాన స్థితితో ఉన్న సమయముగా మాట్లాడదాము. మానవాళి పాపములోనికి పతనమగుటను దైవికమైన రాజుకు విరోధముగా తిరుగుబాటు చేయుట అని సంబోధిద్దాము. మరియు విమోచన దశను, దేవుడు తన రాజ్యమును మహిమకరమైన ముగింపులోనికి నడిపించుచుండగా సృష్టిలోని ఆరంభ సమాధాన స్థాయిని అధిగమించు అంతిమ సమాధాన కాలముగా పిలుద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఈ మూడు దశలను గూర్చి మనము చారిత్రిక క్రమములో మాట్లాడదాము, ఆరంభ సమాధానముతో ఆరంభించి, మానవ తిరుగుబాటుతో కొనసాగించి, రాజ్యములోని అంతిమ సమాధాన కాలముతో ముగించుదాము. ఆరంభ సమాధాన కాలము వైపుకు ముందుగా మన దృష్టిని తిప్పుదాము.

## ఆరంభ సమాధానము

ఆదియందు, దేవుడు లోకమును సృజించినప్పుడు, మానవాళి దేవునితో సంపూర్ణ సామరస్యము కలిగి జీవించేది. ఆదాము హవ్వలు విధేయులైన సేవకుల వలె ఉండేవారు. ఫలితంగా, దేవుడు మరియు మానవాళి మధ్య సమాధానము నెలకొన్నది.

మనము ఇంతకు ముందు చూసినట్లు, తన సామంత రాజులుగా సేవించుట కొరకు దేవుడు ఈ కాలములో మానవులను నియమించాడు. మరియు మొదటిగా, దేవుని పట్ల వారు కలిగియున్న బాధ్యతకు పరిపూర్ణ అనుగుణ్యముగా మానవాళి ఈ భూమికను నెరవేర్చింది. ఫలితంగా, ఆదాము హవ్వలు దేవునితో దగ్గర సంబంధము ద్వారా దీవించబడి, జీవితము ఆనందముగాను, సులభముగాను ఉన్న ఏదెను తోటలో నివసించారు.

వాస్తవానికి, మిగిలిన లేఖనమంతా ఈ తోట సందర్భమును గొప్ప సమాధానము మరియు ఐశ్వర్యము కలిగియున్న సమయముగా చూసేవారు. ఉదాహరణకు, యెషయా 51:3లో మనము ఈ మాటలను చదువుతాము:

> యెహోవా సీయోనును ఆదరించుచున్నాడు, దాని పాడైన స్థలములన్నిటిని ఆదరించి, దాని అరణ్యస్థలములను ఏదెనువలె చేయుచున్నాడు. దాని యెడారి భూములు యెహోవా తోటవలెనగునట్లు చేయుచున్నాడు. ఆనంద సంతోషములును కృతజ్ఞతాస్తుతియు సంగీతగానమును దానిలో వినబడును (యెషయా 51:3).

ఏదెను తోటలో సమాధానము ఉన్న కాలమందు, మానవ జీవితము ఆనందము మరియు సంతోషముతో నిండినదిగాను, కృతజ్ఞత మరియు గానములతో నిండినదిగాను ఉండేది. ఈ ఆరంభ కాలములో మిగిలిన లోకమంతా అభివృద్ధి చెందనిదిగా ఉండేది. అయితే మానవ సమాజము ఉనికిలో ఉండిన తోటలో, గొప్ప సమాధానము ఉండేది.

మరియు ఆది. 3లో మనము చదువునట్లు, ఇది పనిచేయుట మరియు పిల్లలకు జన్మనిచ్చుట సుళువుగాను, ఎంతో ఆనందముగాను ఉండు లోకమైయుండెను. ఏ విరోధి యుద్ధమునకు రాలేదు; ఏ జంతువు హింసకు పూనుకోలేదు; ఏ రోగము ఆరోగ్యమునకు ఆటంకం కలిగించలేదు; ఏ కరవు లేక వరద లేక అగ్ని గృహములను మరియు పంటలను నాశనం చేయలేదు. బదులుగా, దేవుడు ఆదాము హవ్వలకు మృదువైన సంరక్షణ ఇచ్చి, తోటలో చల్లని వేళ వారితో కలిసాడు మరియు వారితో నడిచాడు కూడా.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

క్లుప్తంగా చెబితే, ఇది నిబంధనలోని భాగములన్నీ మానవాళికి మేలు చేయు విధముగా సరియైన రీతిలో పని చేసిన లోకమైయున్నది. గొప్ప రాజు అయిన దేవుడు, వారిని సృజించుట ద్వారా, వారిని ఆహ్లాదకరమైన తోటలో ఉంచుట ద్వారా మరియు సర్వసృష్టి మీద వారికి అధికారమును అనుగ్రహించుట ద్వారా తన ప్రజల పట్ల అమోఘమైన సద్భావనను కనుపరచాడు. మానవ బాధ్యతల విషయములో, వారు ఆయనను సేవించాలని మరియు వారికి విధేయత చూపాలని దేవుడు కోరాడు. మరియు వారు ఏ తప్పిదము లేకుండా అ బాధ్యతను నెరవేర్చారు. మరియు పరిణామాల విషయములో, మానవాళి యొక్క విధేయత దేవుని నుండి గొప్ప ఆశీర్వాదములను కలిగించింది. మానవాళి కొరకు దేవుడు లోకమును ఈ విధముగా సృజించాడు, మరియు లోకము ఇప్పటికీ ఇదే విధముగా ఉండవలసియున్నది.

విచారకరముగా, దేవుని రాజ్యము యొక్క చరిత్ర ఈ ఆరంభ సమాధాన కాలమును దాటి దేవుని మీద తిరుగుబాటు చేయబడిన కాలములోనికి నడుస్తుంది — మానవాళి తమ గొప్ప రాజు పట్ల తాము కలిగియున్న నిబంధన బాధ్యతలను ఉల్లంఘించి, ఆయనకు విరోధముగా తిరుగుబాటు చేసిన కాలము.

### తిరుగుబాటు

ఆదియందు మానవాళి దేవుని మీద చేసిన తిరుగుబాటును గూర్చి మనందరికీ తెలుసు. నిషేధించబడిన మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములో నుండి తినునట్లు సర్పము హవ్వను శోధించగా, హవ్వ శోధనకు లొంగిపోయినట్లు ఆదికాండము 3 నమోదు చేస్తుంది. ఆమె తినిన మీదట ఆ ఫలములో కొంత ఆదామునకు ఇచ్చింది, ఆదాము కూడా తిన్నాడు. ఈ విధముగా పాపము చేయుట ద్వారా, మానవులు తమ నిబంధన బాధ్యతలలో ఒకదానిని ఉల్లంఘించారు. ఫలితంగా, వారు నిబంధన శాపములను ఎదుర్కొన్నారు.

వారి తిరుగుబాటుకు స్పందనగా, దేవుడు ఆదాము హవ్వలను తోటలో నుండి బయటకు తొలగించి, భూమిని సాగుచేయుటకు కష్టమైన, ప్రసవ వేదనతో కూడిన, రోగము కరువు క్రూర మృగములు మరియు యుద్ధము వారికి మరియు వారి పిల్లలకు అపాయము కలిగించిన లోకములోనికి పంపివేశాడు. వారు అప్పటికీ నిబంధన బాధ్యతలకు కట్టుబడియున్నారు, కాని వారు ఈ బాధ్యతల విషయములో విఫలమైనందుకు ప్రతికూల పరిణామాలను అనుభవించారు.

మరియు ఈ తిరుగుబాటు చరిత్రయందంతటా లోకములో కనిపించింది. మానవాళి గొప్ప రాజుకు విరోధముగా తిరుగుబాటు చేయుట కొనసాగించింది, మరియు దేవుడు నిబంధన శాపములతో మానవాళిని శిక్షించుట కొనసాగించాడు. నోవహు దినములలో ఆయన జలప్రళయముతో సర్వలోకమును నాశనం చేశాడు. రోగము మరియు ప్రకృతి మరియు యుద్ధము అనేక తరముల పాటు మానవాళిని అతలాకుతలం చేయుటకు ఆయన అనుమతించాడు. మరియు ఇంత జరిగినప్పటికీ, మానవాళి తగిన గుణపాఠమును నేర్చుకోలేదు. పశ్చాత్తాపముతో దేవుని వైపుకు తిరుగుటకు మరియు నిబంధన బాధ్యతలను పాటించుటకు బదులుగా,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము తిరుగుబాటు చేయుట కొనసాగించి, నిబంధన శాపములను కూడగట్టుకున్నాము. అయితే కనికరముతో, తిరుగుబాటు మరియు శాపములో దేవుడు మనలను విడిచిపెట్టలేదు. బదులుగా, ఆయన రాజ్యమునకు అంతిమ సమాధానమును తీసుకొనివచ్చుటకు, ఆయన ప్రజలను ఆశీర్వదించుటకు ఆయన నిర్ధారించుకున్నాడు.

## అంతిమ సమాధానము

కొన్ని చిన్న మార్గములలో, మానవాళి పాపములోనికి పడిపోయిన తరువాత వెంటనే ఆయన రాజ్యములో సమాధానమును పునరుద్ధరించుటను దేవుడు ఆరంభించాడు. ఆదికాండము 3వ అధ్యాయములో మనము చూచునట్లు, ఆదాము హవ్వలు పాపము చేసినప్పుడు వెంటనే దేవుడు వారిని మొత్తలేదు. బదులుగా, వారు జీవించుటకు ఆయన అనుమతినిచ్చాడు. మరియు వారిని శపించుటకు మధ్య, వారికి ఆయన మొదటిసారిగా సువార్తను ప్రతిపాదించాడు. ఆది. 3:15లో దేవుడు సర్పముతో పలికిన మాటలను వినండి:

> మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను (ఆది. 3:15).

ఇక్కడ, స్త్రీ సంతతి సర్పము యొక్క తలను చితకద్రొక్కుతుంది అని దేవుడు వివరించాడు. వేదాంతవేత్తలు సాధారణంగా దీనిని *ప్రోటోఏవన్గెలియోన్* లేక "మొదటి సువార్త" అని పిలుస్తారు, ఎందుకంటే పాపమను శాపము నుండి మానవాళిని విమోచించుట కొరకు ఇక్కడ చరిత్రలో మొదటిసారి దేవుడు విమోచకుని పంపుతానని ప్రతిపాదించాడు.

ఈ భావనలో, పతనము తరువాత లోకము యొక్క చరిత్ర అంతటిలో, పూర్ణ విమోచన మరియు ఆయన రాజ్యము యొక్క సాఫల్యత అను లక్ష్యము కొరకు దేవుడు పని చేశాడు. దేవునితో కొందరిని సమాధాన పరుస్తూ, దేవుడు మరియు అయన విమోచించబడిన ప్రజల మధ్య సమాధానమును స్థిరపరుస్తూ సువార్త పనిచేయుచుండినది అని పాత నిబంధన తెలియజేస్తుంది. అయితే పాత నిబంధన కాలమంతా తనకు నమ్మకముగా ఉన్న ప్రజలను దేవుడు కలిగియుండినప్పటికీ, ఆరంభ సమాధాన దినములలో అది కనుపరచిన మహిమలోనికి ఆయన తన రాజ్యమును పునరుద్ధరించలేదు.

కాని క్రీస్తు యొక్క భూలోక పరిచర్య కాలములో, రాజ్యము దాని నెరవేర్పు యొక్క అంతిమ దశలకు చేరగా సమాధానము యొక్క పునరుద్ధరణ వేగంగా ముందుకు కొనసాగింది. పాత నిబంధన అంతా ఎదురుచూసిన విమోచకుడు యేసే. భూమి మీద నమ్మకమైన రాజ్యమును పునఃనిర్మించుటకు మరియు దేవుని పరలోక రాజ్యమును సర్వలోకమునకు వ్యాపింపజేయుటకు దేవుని సామంత రాజుగా ఆయన భూమి

మీదికి వచ్చాడు. ఆయన ఈ పనిని ఇప్పటికి కూడా కొనసాగించుచున్నాడు. మరియు ఆయన మహిమలో మరలా తిరిగివచ్చినప్పుడు, రాజ్యము యొక్క పునరుద్ధరణను యేసు పూర్తిచేసి, మన దైవికమైన రాజుతో మహిమగల అంతిమ సమాధానములోనికి సర్వలోకమును నడిపిస్తాడు.

దేవుని రాజ్యము యొక్క పరిస్థితులను ఇప్పటి వరకు మనము విశదీకరించాము కాబట్టి, ఇప్పుడు మన రెండవ ప్రధానమైన అంశమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము: దేవుని రాజ్యములో జీవితము. ఈ భాగములో, తన రాజ్యములో దేవుడు మనకు పురమాయించిన రెండింతల లక్ష్యము మీద మనము దృష్టిపెడదాము.

## రాజ్యములో జీవితము

ఈ పాఠములో ఇంతకు ముందు, మనము అనుసరించవలసిన అత్యంత ప్రాముఖ్యమైన నైతిక లక్ష్యము ఆయన రాజ్యము యొక్క విజయము ద్వారా దేవుని మహిమపరచుట అయ్యున్నది అని మనము చూశాము. ఇప్పుడు, ఈ లక్ష్యము యొక్క కొన్ని ఆచరణాత్మక అంతర్భావములను, ముఖ్యముగా దేవుని రాజ్య పౌరులముగా మన జీవితములకు సంబంధించిన అంతర్భావములను పరిగణిద్దాము. ప్రత్యేకముగా, ఈ ప్రశ్నకు జవాబుల కొరకు మనము చూద్దాము: దేవుని రాజ్యమును వెదకుచుండగా మనము ఏ విధమైన లక్ష్యములను అన్వేషించాలి?

*వెస్ట్మినిస్టర్ షార్టర్ కేటకిజం* దాని యొక్క మొదటి ప్రశ్నోత్తరములో జీవితములో మన లక్ష్యముల కొరకు విశేషమైన మార్గదర్శకమును అందిస్తుంది. ప్రశ్న:

> మానవుని యొక్క ముఖ్య లక్ష్యము ఏమిటి?

దీనికి మతోపదేశము ఇచ్చిన జవాబు:

> దేవుని మహిమపరచుట మరియు నిత్యము ఆయనను ఆస్వాదించుట మానవుని ముఖ్య లక్ష్యమైయున్నది.

కేటకిజం రెండింతల లక్ష్యమును వర్ణిస్తుంది అని మీరు గమనించవచ్చు. ఒక వైపున, మనము దేవుని మహిమను వెదకాలని అది చెబుతుంది. మరొక వైపున, నిత్యము మనము దేవునియందు ఆనందించుటను వెదకాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుని రాజ్యము యొక్క రెండింతల లక్ష్యమును గూర్చిన మన సంభాషణ ఇదే విభజనను అనుసరిస్తుంది. మొదటిగా, మన దైవికమైన రాజుగా దేవుని మహిమపరచుట అంటే ఏమిటో మనము పరిగణిద్దాము. మరియు రెండవదిగా, ఆయన రాజ్యములో దేవుని ఆస్వాదించుటను గూర్చి మనము మాట్లాడదాము. మన దైవికమైన రాజుగా దేవుని మహిమపరచు లక్ష్యమును గూర్చి మాట్లాడుతూ ఆరంభిద్దాము.

## దేవుని మహిమపరచుట

ఈ భాగములో, ఆయన రాజ్యము యొక్క విజయము ద్వారా దేవుడు ప్రధానముగా మహిమపరచబడతాడు అను ఆలోచనను మనము విశదీకరిద్దాము, మరియు దీనిని మనము రెండు భాగములలో చూద్దాము. మొదటిగా, మనము దేవుని మహిమను నిర్వచిద్దాము, మరియు రెండవదిగా దేవుని మహిమపరచు విషయమును మనము పరిగణిద్దాము. దేవుని మహిమతో ఆరంభిద్దాము.

### దేవుని మహిమ

దేవుని గూర్చి అనేక విభిన్నమైన విషయములను తెలియజేయుటకు లేఖనము "మహిమ" — లేక హెబ్రీ భాషలో *కవోద్* మరియు గ్రీకు భాషలో *డొక్స* — అను పదమును ఉపయోగిస్తుంది. చాలాసార్లు, దేవుని "మహిమ" ఆయన ప్రత్యక్షత అయ్యున్నది, ప్రత్యేకముగా నిర్గమ. 24:17 లేక యెహె. 10:4లో వలె ఆయన చుట్టూ ఉన్న అగ్ని స్తంభము. అయితే దేవుని మహిమ నీతిశాస్త్రము యొక్క లక్ష్యమైయున్నది అని మనము చెప్పునప్పుడు, మనము ప్రధానముగా ఆయన ప్రత్యక్షత దృష్ట్యా మాట్లాడుటలేదు. బదులుగా, మనము దేవుని ఖ్యాతి లేక పేరును గూర్చి, ముఖ్యముగా ఆయన చేయు బలమైన కార్యముల ద్వారా ఆయన పొందు ఖ్యాతిని గూర్చి మాట్లాడతాము. ఉదాహరణకు, నిర్గమ. 14:4లో దేవుడు ఈ మాటలను పలికాడు:

> అయితే నేను ఫరో హృదయమును కఠినపరచెదను; అతడు వారిని తరుమగా; నేను ఫరోవలనను అతని సమస్త సేనవలనను మహిమ తెచ్చుకొందును; నేను యెహోవానని ఐగుప్తీయులందరు తెలిసికొందురనెను. వారు ఆలాగు దిగిరి (నిర్గమ. 14:4).

ఈ వాక్యభాగములో, ఆయన శక్తి వారిని ఓడించింది అని ఐగుప్తీయులు చూసినప్పుడు ఆయన మహిమ, అనగా ఆయన పేరు లేక ఖ్యాతి యొక్క గుర్తింపు పెరుగుతుంది అని దేవుడు సూచించాడు. వారు ఆయన మహిమను ద్వేషిస్తారుగాని, వారు దానిని గుర్తించవలసియున్నది.

దేవుని ఖ్యాతి మరియు పేరుకు అనుబంధముగానే, ఆయనకు ఇవ్వబడు గౌరవము మరియు స్తుతి దృష్ట్యా కూడా దేవుని మహిమపై మనము ఆసక్తి కలిగియున్నాము. దేవుని మహిమతో నిండిన శక్తిగల కార్యములను వ్యతిరేకించిన ఐగుప్తీయులకు భిన్నముగా, క్రైస్తవులు దేవుని శక్తిని మెచ్చుకొని ఆయన క్రియలను ప్రకటించుట ద్వారా మరియు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుట ద్వారా ఆయన ఖ్యాతిని మరియు పేరును గొప్పచేయవలసియున్నది. ఉదాహరణకు, కీర్తనలు 29:1-2లో "మహిమ" అను మాట యొక్క అర్థము ఇదే, అక్కడ మనము ఈ మాటలను చదువుతాము:

> ప్రభావ మహాత్మ్యములను యెహోవాకు ఆరోపించుడి యెహోవా నామమునకు చెందవలసిన ప్రభావమును ఆయనకు ఆరోపించుడి; ప్రతిష్ఠితములగు ఆభరణములను ధరించుకొని ఆయన యెదుట సాగిలపడుడి (కీర్తనలు 29:1-2).

మరొక ఉదాహరణగా, ప్రకటన 4:9-11లోని మాటలను వినండి:

> ఆ సింహాసనమునందు ఆసీనుడైయుండి యుగయుగములు జీవించుచున్న వానికి మహిమయు ఘనతయు కృతజ్ఞతాస్తుతులును కలుగునుగాకని ఆ జీవులు కీర్తించుచుండగా ఆ యిరువది నలుగురు పెద్దలు సింహాసనమునందు ఆసీనుడైయుండువాని యెదుట సాగిలపడి, యుగయుగములు జీవించుచున్న వానికి నమస్కారము చేయుచు– ప్రభువా, మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి; నీ చిత్తమునుబట్టి అవి యుండెను; దానినిబట్టియే సృష్టింపబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవని చెప్పుచు, తమ కిరీటములను ఆ సింహాసనము ఎదుట వేసిరి (ప్రకటన 4:9-11).

దేవుడు తన సింహాసనము మీద కూర్చొనియుండి ఈ ఆరాధనను పొందుతాడు అని ఈ చిన్న వాక్యభాగములో మూడు సార్లు మనము చూస్తాము. మరియు లేఖనమంతటా ఈ దృశ్యము స్థిరముగా కనిపిస్తుంది.

దేవుని మహిమ ఏమిటో మరియు ఆయన రాజరికముతో అది ఎలాంటి అనుబంధము కలిగియున్నదో మనము చూశాము కాబట్టి, ఇప్పుడు మనము దేవుని మహిమను చూడవలసియున్నది. ఈ భాగములో, మనము ఇలాంటి ప్రశ్నలను అడుగుతాము: దేవుని మహిమ మన లక్ష్యము ఎందుకు అయ్యున్నది? మరియు, మన దైవిక రాజు యొక్క మహిమను మనము ఎలా పెంచగలము?

## దేవుని మహిమపరచుట

అత్యంత ప్రాథమికముగా, ఆయన మన రాజు అయ్యున్నాడు గనుక మానవులు దేవుని మహిమపరచ బద్ధులైయున్నారు. మరియు మన రాజుగా, మన స్తుతి ఆరాధనను కోరు హక్కు ఆయనకు ఉన్నది. దాని మొదటి ప్రశ్నోత్తరములో వెస్ట్మి *నిస్టర్ షార్టర్ కేటకిజం* సూచించుచున్నట్లు, దేవుని మహిమను పెంచుట మానవాళి యొక్క ప్రాథమిక ఉద్దేశ్యమైయున్నది. లేఖనములో దీనిని చూడగల ఉత్తమమైన స్థలము సృష్టి వృత్తాంతమైయున్నది, అక్కడ మానవాళిని సృజించుటకు తాను కలిగియున్న ఉద్దేశ్యమును దేవుడు విశేషముగా తెలియజేశాడు. ఆది. 1:26-28లోని మాటలను వినండి:

> దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారుసముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను. దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:26-28).

దేవుడు మానవాళిని సృజించినప్పుడు, ఆయన మనకు ఒక ఉద్దేశ్యమును ఇచ్చాడు. మరియు దాని సామంత రాజులుగా భూమిని లోపరచుకొనుట, ఆయన పాలనను మరియు ఆయన రాజ్యములోని ఆశీర్వాదములను సర్వలోకములో వ్యాపింపజేయుట ఆ ఉద్దేశ్యమైయున్నది. మరియు క్రీస్తు యొక్క సామంత రాజరికములో కూడా, ఇదే మన ఉద్దేశ్యమైయున్నది. మనము లోకమును అభివృద్ధి చేసి, దేవుని పరిపాలన మరియు ఆశీర్వాదములను పెంచాలి. మరియు ఆయన రాజ్యములో పౌరులను పెంచి, మన గొప్ప ప్రభువును రాజునైన ఆయన మహిమను మరియు స్తుతిని గుర్తించునట్లు వారికి బోధించాలి. మనము ఈ ఉద్దేశ్యమును నెరవేర్చుటకు ప్రయత్నించుచుండగా, దేవుని యోగ్యత, పేరు మరియు ఖ్యాతి పెరుగుతాయి. ఈ విధంగా, ఆయన మహిమ కూడా పెరుగుతుంది.

మరియు లేఖనమంతటా దేవుని మహిమ మీద ఈ ఉద్ఘాటన అనేకసార్లు పునరావృతమగుటను మనము చూస్తాము. ఉదాహరణకు, ఆయన ఖ్యాతిని పెంచు దేవుని సత్క్రియలను మరియు శక్తిని ధ్యానించమని కీర్తనలు మనకు బోధిస్తాయి. మరియు ఈ విషయములను గూర్చి పాడమని అవి మనకు బోధిస్తాయి, అవి ఆయనను ఘనపరచు మరియు స్తుతించు విధానములైయున్నవి.

మరియు చారిత్రిక గ్రంథములు శక్తి, కనికరము, మరియు తీర్పులతో నిండియున్న దేవుని కార్యములను నమోదు చేస్తాయి. వాటి నివేదికల ద్వారా, దేవుని మంచితనమును మరియు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సార్వభౌమత్వమును జ్ఞాపకముంచుకోమని మనకు బోధిస్తాయి. మరియు ఆయనను స్తుతించుటకు అదనపు కారణములను ఇస్తాయి.

అలాగే, ప్రవచన గ్రంథములు, దేవుని భవిష్యత్ మహిమను గూర్చి నిరీక్షించమని మనకు బోధిస్తాయి. మరియు ఈ జీవితములో నీతిని అన్వేషించుటకు ఈ నిరీక్షణ మన పురికొల్పు అయ్యుండాలి.

ఇంతేగాక, దేవుని ధర్మశాస్త్రములో, దేవుని ఆజ్ఞలన్నిటికీ విధేయత చూపుట ఆయన మహిమను గౌరవించుటతో సరిపోల్చబడింది. ద్వితీ. 28:58లో మోషే ధర్మశాస్త్రమును క్రోడీకరించిన విధానమును వినండి:

> నీవు జాగ్రత్తపడి యీ గ్రంథములో వ్రాయబడిన యీ ధర్మశాస్త్ర వాక్యములన్నిటిని అనుసరించి గైకొనుచు, నీ దేవుడైన యెహోవా అను ఆ మహిమగల భీకరమైన నామమునకు భయపడనియెడల యెహోవా నీకును నీ సంతతికిని ఆశ్చర్యమైన తెగుళ్లను కలుగజేయును. అవి దీర్ఘకాలముండు గొప్ప తెగుళ్లును చెడ్డ రోగములునై యుండును (ద్వితీ. 28:58).

ప్రధానముగా, మోషే ఇక్కడ కేవలం *ఒక* ఆజ్ఞను మాత్రమే తెలియజేశాడు. అయితే అతడు దానిని రెండు విధానములలో వర్ణించాడు. సులువుగా చెబితే, దేవుని మహిమగల అద్భుతమైన పేరును గౌరవించుట ఆయన ధర్మశాస్త్రములోని మాటలను జాగ్రత్తగా పాటించుట అయ్యున్నది. ఎందుకంటే దేవుని పట్ల మరియు ఆయన మహిమ పట్ల సరియైన గౌరవమును మనము కలిగియున్నప్పుడు, ఆ గౌరవమును మనము ఆయన ఆజ్ఞలన్నిటికీ విధేయత చూపుట ద్వారా వ్యక్తపరుస్తాము.

మత్తయి 22:37-40లో యేసు ఇదే ఆలోచనను బోధించాడు. అక్కడ ఆయన పలికిన మాటలను వినండి:

> అందుకాయన నీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే. ఇది ముఖ్య మైనదియు మొదటిదియునైన ఆజ్ఞ. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే. ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమై యున్నవని అతనితో చెప్పెను (మత్తయి 22:37-40).

దేవుని ప్రేమించమను ఆజ్ఞ మిగిలిన ఆజ్ఞలన్నిటికీ ఆధారముగా ఉన్నది అని బోధించుటకు యేసు ద్వితీ. 6:5ను ఉల్లేఖించాడు. మరియు అవును, దేవుని ప్రేమించుటలో ఆయన యోగ్యతను గుర్తించుట మరియు ఉద్ఘాటించుట, అలాగే ఆయనను మెచ్చుకొనుట మరియు గౌరవించుట భాగమైయున్నవి. క్లుప్తంగా, దేవుని ప్రేమించుట ఆయనను మహిమపరచుటకు ఒక ప్రాముఖ్యమైన మార్గమైయున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇప్పుడు, దేవుని మహిమపరచు లక్ష్యము మీద మన హృదయములను నిలుపుట ఎంత ప్రాముఖ్యమైయున్నప్పటికీ, దేవుని మహిమపరచుట మన రెండింతల లక్ష్యములో ఒక భాగము మాత్రమే అయ్యున్నది. మనము నిత్యము దేవుని ఆస్వాదించవలసియున్నది. కాబట్టి, మన ముఖ్య లక్ష్యములో ఎంతో ప్రాముఖ్యమైన విషయమైన దేవుని ఆస్వాదించుటను విశదీకరిద్దాము.

## దేవుని ఆస్వాదించుట

ఇప్పుడు, బైబిలు నీతిశాస్త్రము యొక్క ప్రధానమైన లక్ష్యములలో మన సొంత ఆస్వాదింపు కూడా ఒకటైయున్నదని మనము మాట్లాడునప్పుడు, కొంతమంది క్రైస్తవులు ఆశ్చర్యమును వ్యక్తపరుస్తారు. ఎందుకంటే, నైతిక జీవనము కొరకు మనము కలిగియున్న ప్రామాణికత దేవుని గుణమైయున్నదిగాని, మన సొంత ఆశలు మరియు కోరికలు కాదు. కాబట్టి, మనము ఈ ఉద్రిక్తతను ఎలా పరిష్కరించాలి? ఆనందించుటకు మనము కలిగియున్న కోరికలను ఆయనను మహిమపరచు మరియు ఆయన రాజరికమును ఘనపరచు లోకముతో ఎలా సంధిచేయగలము? సరే, నిరాశ్చర్యముగా, తగిన రీతిలో మానవులు విషయములను ఆస్వాదించుట దేవునికి మహిమను కలిగిస్తుంది అనునది దీనికి జవాబైయున్నది.

మానవులు దేవుని ఆస్వాదించుట వాస్తవానికి దేవునికి మహిమను కలిగిస్తుంది అని సూచించు రెండు పరిగణలను గూర్చి మనము మాట్లాడదాము. మొదటిగా, దేవుని రాజ్యములో మానవాళి యొక్క భూమికను పరిగణిద్దాము. మరియు రెండవదిగా, ఆయన రాజ్యమును పాలించుటకు దేవుడు ఇచ్చిన ధర్మశాస్త్రము యొక్క భూమికను చూద్దాము. దైవికమైన రాజుకు మహిమను తెచ్చుటకు మాధ్యమముగా మానవాళి కొరకు దేవుడు కలిగియున్న ఉద్దేశ్యమును చూస్తూ ఆరంభిద్దాము.

### మానవాళి యొక్క భూమిక

దేవుడు లోకమును సృజించినప్పుడు, దేవుని రాజ్యమును నింపుట మరియు దానిని పాలించుట మానవాళి యొక్క భూమిక అయ్యుండినది. అయితే ఆయనను ఊరకనే సేవించు పౌరులు మాత్రమే దేవునికి అక్కరలేదు. దేవుడు ప్రేమగల రాజైయున్నాడు. ఆయన మంచివాడు, కృపగలవాడు మరియు మనకు దయ చూపువాడు. మరియు మనము ఆయనను ప్రేమించాలని ఆయన కోరుతున్నాడు. ఆయన ఆదర్శవంతమైన రాజ్యము మనము ఆయన అంటే భయపడు మరియు శిక్షను తప్పించుకొనుటకు ఆయనకు విధేయత చూపు రాజ్యము కాదు. బదులుగా, దేవుని ఆదర్శవంతమైన రాజ్యములో ప్రతి ఒక్కరు ప్రభువును ప్రేమిస్తారు ఆయనతోను ఆయన ప్రజలతోను సహవాసము చేస్తారు.

రోమా. 14:17ను పరిగణించండి, అక్కడ పౌలు ఈ విషయమును తెలియజేశాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది (రోమా. 14:17).

దేవుని రాజ్యములోని ప్రజలు శాంతి సమాధానములతో నిండియుండాలి. మరొక మాటలో, వారి దేవుడు వారికిచ్చు ఆశీర్వాదములను వారు అనుభవించాలి. మరియు మత్తయి 13:44లో యేసు బోధించిన ఈ మాటలను వినండి:

> పరలోకరాజ్యము, పొలములో దాచబడిన ధనమును పోలియున్నది. ఒక మనుష్యుడు దాని కనుగొని దాచి పెట్టి, అది దొరికిన సంతోషముతో వెళ్లి, తనకు కలిగినదంతయు అమ్మి ఆ పొలమును కొనును (మత్తయి 13:44).

దేవుని రాజ్యము గొప్ప ఆనందమునకు కారణమైయున్నది. ఆనందము మరియు ఆస్వాదింపు దేవుని రాజ్య ఆశీర్వాదములకు సరియైన మానవ స్పందన అయ్యున్నది.

రానున్న దేవుని తీర్పు దినమును వివరించిన నేపథ్యములో యేసు ఈ బోధను ఇచ్చుట గుర్తించదగిన విషయము. ఆ దినమందు, దేవునికి నమ్మకముగా ఉండువారు అమోఘమైన మహిమను పొందుకుంటారు — ఈ జీవితములో మనము చెల్లించగల వెల అంతటిని మించిన మహిమ అది. ఈ రాబోవు మహిమను బట్టి, మనము పరలోకమందు ధనమును కూడబెట్టుకొనుచున్నాము అని తెలుసుకొని మన ప్రస్తుత రాజ్య పాలుపంపులలో ఆనందించాలి.

దేవుని రాజ్యములో మానవాళికి ఇవ్వబడిన భూమిక కారణంగా సరియైన రీతిలో మానవులు విషయములను ఆస్వాదించుట దేవునికి మహిమను కలిగిస్తుంది అని మనము చూశాము కాబట్టి, ఇప్పుడు ధర్మశాస్త్రము యొక్క భూమికను పరిశీలిస్తూ, మనకు ఆనందము కలిగించు విధముగా దేవుని రాజ్య నియమాలు ఎలా రూపొందించబడినవో మరియు ఉద్దేశించబడినవో చూద్దాము.

## ధర్మశాస్త్రము యొక్క భూమిక

దేవుని ధర్మశాస్త్రము ఆయన తన రాజ్యమును పాలించుటకు బయలుపరచబడిన ప్రామాణికత అయ్యున్నది, మరియు మనము దానిని అనుసరించి జీవించబద్ధులమైయున్నాము. మరియు మనము ధర్మశాస్త్రమునకు అనుగుణంగా జీవించినప్పుడు, ఆయన రాజ్యములోని విధేయతగల పౌరుల కొరకు దేవుడు ఉద్దేశించిన ఆశీర్వాదములను మనము పొందుకుంటాము. కాబట్టి, ఆశీర్వాదము మరియు ఆస్వాదింపులోనికి నడిపించు విధానములలో జీవించునట్లు మనకు ఉపదేశించుట ధర్మశాస్త్రము యొక్క భూమికలలో ఒకటైయున్నది అని మనము చెప్పవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇప్పుడు, మనము ధర్మశాస్త్రమును తప్పుగా ఉపయోగిస్తే, దేవుడు ఎన్నడునూ ఉద్దేశించని భూమికను నెరవేర్చమని మనము ధర్మశాస్త్రమును అడుగుట అవుతుంది. మరియు అది తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది. ఉదాహరణకు, ధర్మశాస్త్రమును అనుసరించి మనము రక్షణను పొందుటకు ప్రయత్నిస్తే, ధర్మశాస్త్రము మనలను మరణమునకు పాత్రులనుగా చేస్తుంది. గలతీ. 3:10లో ఈ మాటల ద్వారా ధర్మశాస్త్రమును గూర్చి వ్యాఖ్యానించినప్పుడు పౌలు యొక్క అభిప్రాయము ఇదే అయ్యుండినది:

> ధర్మశాస్త్రము విధించిన క్రియలకు సంబంధులందరు శాపమునకు లోనైయున్నారు: ఎందుకనగా ధర్మశాస్త్రగ్రంథమందు వ్రాయబడిన విధులన్నియు చేయుటయందు నిలుకడగా ఉండని ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది (గలతీ. 3:10).

ధర్మశాస్త్రమును మనము తప్పుగా ఉపయోగించినప్పుడు, అనగా ఉదాహరణకు క్రీస్తు చేసిన కార్యము ద్వారా గాక మన సత్క్రియల ద్వారా రక్షణను సంపాదించుకొనుటకు మనము ప్రయత్నించినప్పుడు, అది శాపము అవుతుంది మరియు అనేక సందర్భములలో, ధర్మశాస్త్రము యొక్క *దురుపయోగమును* గూర్చి బైబిలు కఠినమైన ప్రతికూల పదములను ఉపయోగించి మాట్లాడుతుంది.

అయితే దీని కంటే ఎక్కువగా, దేవుని ధర్మశాస్త్రమును *సరియైన రీతిలో* ఉపయోగించుట మానవాళికి గొప్ప ఆశీర్వాదమును కలిగిస్తుంది అని బైబిలు చెబుతుంది. మరియు ఇది ఆశ్చర్యము కలిగించకూడదు. ఎందుకంటే, ధర్మశాస్త్రము మనకు దేవుని బయలుపరుస్తుంది, మరియు ఆయనను ఎలా సంతోషపరచాలో, ఆయన ఆశీర్వాదములను ఎలా పొందుకోవాలో మనకు బోధిస్తుంది. వాస్తవానికి, లేఖనము దేవుని ధర్మశాస్త్రమును గూర్చి కీర్తనలు 1:2 వంటి చోట్ల ఆనందించదగినది అని, మరియు కీర్తనలు 119:29 వంటి చోట్ల కృపా వరము అని మాట్లాడుతుంది. ద్వితీ. 28:1-14 వంటి చోట్ల వలె, ధర్మశాస్త్రమును అనుసరించుట దేవుని రాజ్యములో నిబంధన ఆశీర్వాదములకు దారితీస్తుంది అని కూడా అది బోధిస్తుంది. క్లుప్తంగా, మన మేలు కొరకు, మన వృద్ధి కొరకు, మరియు మన ఆనందము కొరకు ధర్మశాస్త్రము ఇవ్వబడినది. కీర్తనలు 19:7-8లో ధర్మశాస్త్రమును గూర్చిన ఈ అభిప్రాయమును క్రోడీకరిస్తూ దావీదు ఈ మాటలను వ్రాశాడు:

> యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది; అది ప్రాణమును తెప్పరిల్లజేయును... యెహోవా ఉపదేశములు నిర్దోషమైనవి, అవి హృదయమును సంతోషపరచును (కీర్తనలు 19:7-8).

మన జీవితములలో ఆనందమును పొందుకొనుటకు గాను అనుసరించుటకు దేవుడు మనకు కొన్ని నియమములను ఇచ్చాడు. మరియు ఆ నియమములు ఆయన ధర్మశాస్త్రము అయ్యున్నది. కాబట్టి,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మనము దేవుని ధర్మశాస్త్రమునకు విధేయత చూపినప్పుడు, మనము ఆయనను ఆస్వాదిస్తాము మరియు అదే సమయములో ఆయనను మహిమపరుస్తాము. ఆయన మన విధేయతను దీవిస్తాడు కాబట్టి మరియు మనము ప్రేమించు దేవుని సంతోషపరచుట మనకు నచ్చుతుంది కాబట్టి మనము ఆయనను ఆస్వాదిస్తాము. మన దైవికమైన ఆనందము ఆయన ఉద్దేశ్యమును నెరవేర్చుట ద్వారా, ఆయన యోగ్యతను గుర్తించుట ద్వారా, మరియు ఆయనకు కృతజ్ఞత తెలుపుట ద్వారా దేవునికి మహిమను తెస్తుంది. ఈ మార్గములన్నిటిలో, దేవుని ఆస్వాదించుట మానవాళి కొరకు దేవుడు కలిగియున్న లక్ష్యములో ప్రాముఖ్యమైన భాగమైయున్నది అని ధర్మశాస్త్రము యొక్క భూమిక చూపుతుంది.

ఇప్పుడు, మన ప్రస్తుత లోకములో, మనము దేవుని ఆస్వాదించుటకు మన శ్రమలు చాలాసార్లు ఆటంకముగా ఉంటాయి. అయితే దేవుడు మన కొరకు కలిగియున్న ప్రణాళికలో, మన శ్రమలు మనము దేవుని మరి ఎక్కువగా ఆస్వాదించుటకు మాధ్యమాలైయున్నాయని మనము గుర్తుంచుకోవాలి. ప్రశస్తమైన లోహములలోని అశుద్ధ పదార్థములను శుద్ధిచేయుటకు కంసాలి అగ్నిని ఉపయోగించు విధముగానే దేవుడు శ్రమను ఉపయోగించుకుంటాడు అని రోమా. 5:3-5, యాకోబు 1:2-4, మరియు 1 పేతురు 4:13 వంటి వాక్యభాగములు మనకు బోధిస్తాయి. దేవుని హస్తములలో, మన శ్రమ మన విశ్వాసమును రుజువుచేయు, మనలను ఆత్మీయ పరిపక్వతలోనికి నడిపించు, మరియు తుదకు మనకు ఆనందము కలిగించు పరికరమైయున్నది.

విమోచించబడిన మానవాళి ఆనందమును అనుభవించుట ఆయన రాజ్యము కొరకు దేవుడు కలిగియున్న ప్రణాళికలో ఒక కీలకమైన విషయము అయ్యున్నది. ఆయన మానవాళికి ఇచ్చిన భూమికను, మరియు ఆయన రాజ్యములో తన ధర్మశాస్త్రమునకు ఆయన ఇచ్చిన భూమికను చూచుట ద్వారా, తన విమోచించబడిన ప్రజల కొరకు దేవుడు కలిగియున్న అంతిమ లక్ష్యములలో ఒకటి మనము ఆయనను *ఆస్వాదించుట* అయ్యున్నది అని మనము చూడవచ్చు. మరియు మన ఆనంద అనుభవములు మన దైవిక రాజుకు గొప్ప మహిమను తేగలవు.

ఈ పాఠములో ఇప్పటి వరకు, దేవుని రాజ్యము యొక్క పరిస్థితులను, దేవుని రాజ్యములో జీవితమును మనము పరిశోధించాము. ఇప్పుడు, మన చివరి ముఖ్యాంశము వైపుకు మన దృష్టిని తిప్పుటకు మనము సిద్ధముగా ఉన్నాము: దేవుని రాజ్యము కొరకు పథకము. ఈ భాగములో, సంఘము దేవుని రాజ్యమును నిర్మించుచుండగా దేవుడు దానికి పురమాయించిన విశేషమైన లక్ష్యముల మీద దృష్టిపెడదాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# రాజ్యము యొక్క పథకము

ప్రతి యుగములోను, లోకము కొరకు దేవుని ప్రణాళిక ఒకే విధముగా ఉన్నది. ఆయన మహిమగల సన్నిధి నివసించుట కొరకు లోకమును పరదైసుగా మార్చు నమ్మకమైన మరియు నీతిగల పౌరులతో నింపుట ద్వారా లోకమంతట ఆయన రాజ్యమును స్థాపించుట ఆయన లక్ష్యమైయున్నది. అయితే ప్రతి యుగములోను ఈ ప్రధానమైన లక్ష్యమును ఎలా సాధించాలో తన ప్రజలకు తెలుపుటకు దేవుడు విశేషమైన లక్ష్యములను ఇచ్చాడు అని గుర్తుంచుకొనుట ఎల్లప్పుడూ ప్రాముఖ్యమైయున్నది.

మన పాఠములోని ఈ భాగములో, ప్రపంచ చరిత్రలోని కొన్ని కీలకమైన దశలలో దేవుడు తన ప్రజలకు ఇచ్చిన రెండు అలాంటి ఆదేశములను దగ్గరగా పరిశీలన చేద్దాము. మొదటిగా, లోకమును సృజించినప్పుడు దేవుడు ఆదాము హవ్వలకు ఇచ్చిన సాంస్కృతిక ఆజ్ఞను పరిగణిద్దాము. మరియు రెండవదిగా, తన పునరుత్థానము  తరువాత యేసు సంఘమునకు ఇచ్చిన గొప్ప ఆజ్ఞను మనము చూద్దాము. ముందుగా సాంస్కృతిక ఆజ్ఞను చూద్దాము.

## సాంస్కృతిక ఆజ్ఞ

మూడు విషయములను పరిగణిస్తూ మనము సాంస్కృతిక ఆజ్ఞను పరిశోధిద్దాము: మొదటిగా, సాంస్కృతిక ఆజ్ఞ అంటే ఏమిటో మరియు అది సాధారణముగా ఏమి కోరుతుందో వివరిస్తూ దానికి నిర్వచనమునిద్దాము. రెండవదిగా, సాంస్కృతిక ఆజ్ఞ మరియు వివాహము మరియు ప్రయాసమును గూర్చి సృష్టి వృత్తాంతములో ఇవ్వబడిన శాసనాల మధ్య ఉన్న అనుబంధమును చర్చిద్దాము. మరియు మూడవదిగా, దేవుని రాజ్యము యొక్క చారిత్రిక పురోగమనము అంతటిలో సాంస్కృతిక ఆజ్ఞ అనువర్తించబడిన పలు విధానములను మనము చూద్దాము. సాంస్కృతిక ఆజ్ఞను నిర్వచిస్తూ ఆరంభిద్దాము.

### నిర్వచనం

సులువైన పదములలో, "సాంస్కృతిక ఆజ్ఞ" అను మాట, మానవ సంస్కృతి యొక్క పురోగమనము ద్వారా ఆయన రాజ్యమును భూదిగంతముల వరకు వ్యాపింపజేయమని మానవులకు దేవుడిచ్చిన ఆజ్ఞను సూచిస్తుంది. ఈ పాఠములో ఇంతకు ముందు మనము చూసినట్లు, దేవుడు లోకమును సృజించినప్పుడు, భూమిని నిండించి లోపరచుకోమని ఆయన మానవాళిని ఆదేశించాడు. ఈ ఆజ్ఞను మనము ఆది. 1:28లోని ఈ మాటలలో చూస్తాము:

> మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి (ఆది. 1:28).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దేవుని రాజ్యమును లోకమందంతటా వ్యాపింపజేయుటకు మనకు ఇవ్వబడిన బాధ్యత దృష్ట్యా ఈ ఆజ్ఞను గూర్చి ఇంతకు ముందే మనము మాట్లాడాము. అయితే వేదాంతవేత్తలు దీనిని సాంస్కృతిక ఆజ్ఞ అని కూడా పిలుస్తారు, ఎందుకంటే భూమిని నింపుట మరియు లోపరచుకొనుటలో ఇంతకుముందు ఎవరు లేని చోట మానవ సంస్కృతులను కట్టుట కూడా భాగమైయున్నది.

దేవుడు లోకమును సృజించినప్పుడు, ఆయన ఏదెను తోటను మాత్రమే మానవాళికి నివాసయోగ్యముగా మార్చాడు, మరియు అది మాత్రమే మానవాళితో ఆయన తన మహిమలో నివసించుటకు సిద్ధపరచబడిన ఏకైక స్థలమైయుండిన విషయమును మీరు జ్ఞాపకము చేసుకోవచ్చు. మిగిలిన లోకమును అభివృద్ధి చేసి, దానిని నిండించుట, దేవుని ప్రజల సమాజమును వ్యాపింపజేయుట, తద్వారా లోకమంతటా దేవుని మహిమగల రాజ్య సన్నిధిని స్థాపించుట మానవాళి బాధ్యత అయ్యుండినది.

ఈ భావనలో, సాంస్కృతిక ఆజ్ఞ నీతిగల, దేవుని-గౌరవించు మానవ జనాభాలను మరియు సమాజములను, మరియు ఈ సమాజముల ద్వారా లోకములో కలుగు అభివృద్ధులను స్థాపించుటకు ఇవ్వబడిన ఆజ్ఞ అయ్యున్నది. జనులులేని లోకమును నింపుట, క్రొత్త సమాజములను కట్టుట, లోకములోని అడవి భూములను మరియు బీడుభూములను దేవుని మహిమ కొరకు అందమైన, ఫలభరితమైన, జీవమునిచ్చు తోటలుగా మార్చుట సాంస్కృతిక ఆజ్ఞ యొక్క గురి అయ్యున్నది.

సాంస్కృతిక ఆజ్ఞ యొక్క మౌలిక నిర్వచనమును ఇప్పటి వరకు మనము చూశాము కాబట్టి, మన రెండవ అంశమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము: సాంస్కృతిక ఆజ్ఞలోని కీలక విషయములకు ప్రాతినిధ్యము వహించు వివాహము మరియు ప్రయాసము అను సృష్టి శాసనములు.

## సృష్టి శాసనాలు

దేవుడు తన ఆజ్ఞలను అనేక విధాలుగా మనకు తెలియజేస్తాడు. ఉదాహరణకు, లేఖనములో నమోదు చేయబడిన ఆజ్ఞలలో చాలా వరకు మౌఖికమైనవైయున్నవి. అనగా, అవి నోటి మాటల ద్వారా తెలియజేయబడినవి. అలాగే ప్రకృతి మరియు ఇతర మానవులతో సహా మన చుట్టూ ఉన్న లోకము ద్వారా ప్రాకృతిక మాధ్యమాలను ఉపయోగించి దేవుడు తన ఆజ్ఞలను మనకు బయలుపరుస్తాడు. అయితే దేవుని సృష్టి క్రియల ద్వారా కూడా దేవుని ఆజ్ఞలు బయలుపరచబడగలవు. సృష్టి శాసనము అనగా భూమ్యాకాశములను చేసినప్పుడు దేవుని మొదటి సృష్టి కార్యముల ద్వారా బయలుపరచబడిన ఒక ఆజ్ఞ అయ్యున్నది.

ఇంతకు ముందు మనము చూసినట్లు, సాంస్కృతిక ఆజ్ఞ మౌఖిక ఆదేశమైయున్నది. దేవుడు మానవాళిని సృజించినప్పుడు వారికి సాంస్కృతిక ఆజ్ఞను ఇస్తూ, భూమిని నింపి దానిని లోపరచుకోమని ఆజ్ఞాపించాడు అని ఆది. 1:28 బోధిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు సాంస్కృతిక ఆజ్ఞలో దేవుడు పలికిన కొన్ని విషయములను ఆయన వివాహము మరియు ప్రయాసము అను సృష్టి శాసనముల ద్వారా కూడా బయలుపరచాడు. ఉదాహరణకు, వివాహము అను సృష్టి శాసనము దేవుడు రెండు లింగములను, అనగా స్త్రీ పురుషులను సృజించుట వెనుక ఉన్న ఉద్దేశ్యము మీద ఆధారపడి ఉంటుంది.

ఆదాము హవ్వల మధ్య జరిగిన వివాహములోని మౌలిక విషయములు మనందరికీ సుపరిచితమైనవే: మొదట, ఆదాము సృజించబడ్డాడు; తరువాత దేవుడు ఆదాము ప్రక్కటెముకలో నుండి హవ్వను చేశాడు; మరియు చివరికి, దేవుడు హవ్వను ఆదాము ఎదుటకు తేగా, వారు భార్యభర్తలయ్యారు. అయితే ఆది. 2:24లో ఆదాము హవ్వల మధ్య జరిగిన వివాహమును గూర్చి మోషే వ్యాఖ్యానించిన విధానమును వినండి:

> ఇందు నిమిత్తము పురుషుడు తలిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏకశరీరముగా ఉందురు (ఆది. 2:24).

ఇక్కడ, దేవుడు వివాహ ఉద్దేశ్యము కొరకు మానవులను స్త్రీ పురుషులుగా సృజించాడు అని మోషే సూచించాడు, ఒక పురుషుడు ఒక స్త్రీతో వివాహము చేసుకొనుట.

సృష్టియందు దేవుని ఉద్దేశ్యములు దేవుని గుణము యొక్క వ్యక్తీకరణములైయున్నవి. ఫలితంగా, అవి మానవులందరికీ నిర్ణాయకమైనవిగా ఉన్నాయి. కాబట్టి, వివాహ ఉద్దేశ్యము కొరకు ఆయన మానవాళిని రెండు లింగములలో సృజించాడు అని మనము చూసినప్పుడు, మానవాళి వివాహములో పాలుపంచుకొను బద్ధులైయున్నారని మరియు వివాహము ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ మధ్య బంధమైయుండాలని మనము నిర్ధారించాలి. అంటే ప్రతి వ్యక్తి వివాహము చేసుకోవాలని దీని అర్థము కాదు. అయితే మొత్తము మీద మానవ జాతి అంతా దైవిక వైవాహిక వ్యవస్థను అనుసరించాలి అని దీని అర్థము అయ్యున్నది.

మరియు వివాహమును గూర్చిన సృష్టి శాసనము భూమిని నింపి, ఫలించి వృద్ధి చెందమని ఇవ్వబడిన సాంస్కృతిక ఆజ్ఞకు అనుబంధము కలిగియున్నది. సులువైన మాటలలో, పిల్లలు వివాహ బంధము లోపల మాత్రమే జన్మించాలి అని లేఖనము హెచ్చరిస్తుంది, కాబట్టి మానవులు వృద్ధి చెందుటకు వివాహము నిశ్చయముగా అవసరమైయున్నది.

ఇదే విధముగా, భూమియందంతటా దేవుని రాజ్యమును వ్యాపింపజేయుటకు ప్రయాసపడమని సూటిగా మనలను ఆజ్ఞాపించు సృష్టి శాసనము ఉన్నది. ఆది. 2:15, 18లోని ఈ వివరములను వినండి:

> మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదెను తోటను సేద్యపరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను. . . మరియు దేవుడైన యెహోవా నరుడు ఒంటరిగా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

**నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను (ఆది. 2:15, 18)**

మొదటి పురుషుడైన ఆదాము దేవుని తోటలో ప్రయాసపడి పని చేయుటకు సృజించబడ్డాడు. మరియు అతని భార్య అయిన హవ్వ ఈ పనిలో అతనికి సహాయము చేయుటకు సృజించబడినది.

కాబట్టి, మనము ఆయన కొరకు ప్రయాసపడుట మానవాళి కొరకు దేవుని ఉద్దేశ్యమైయున్నది అని మనము చదివినప్పుడు, దేవుని కొరకు ప్రయాసపడుటకు మనము నైతికముగా బాధ్యులమైయున్నాము అని మనము నిర్ధారించాలి. మరియు ప్రయాసపడుటను గూర్చి, అనగా లోకమందంతటా మానవ సమాజములను స్థాపించమని ఇవ్వబడిన ఈ సృష్టి శాసనము భూమిని లోపరచుకోమని ఇవ్వబడిన సాంస్కృతిక ఆజ్ఞకు సూటైన అనుబంధము కలిగియున్నది. ఎందుకంటే, ప్రయాసము మరియు కృషి ద్వారా మానవాళి దేవుని తోటను సేద్యపరచవలసియుంటే, దీనిని భూమియందంతటా వ్యాపింపజేయుట కూడా ఎంతో ప్రయాసముతో కూడిన పని అయ్యుండాలి.

ఈ పాఠము అంతటిలో మనము చెప్పిన విధముగానే, దేవుని రాజ్యమును కట్టుట మానవాళి యొక్క లక్ష్యమైయున్నది. మరియు ఈ లక్ష్యమును సాధించుటకు దేవుడు మనకు ఆజ్ఞాపించిన అత్యంత మౌలికమైన రెండు విధానములను సృష్టి శాసనములు మనకు చూపుతాయి. ఫలితంగా, సంఘము ఎల్లప్పుడూ వివాహము మరియు ప్రయాసమును ఉద్ఘాటించాలి మరియు వాటిలో పాలుపంచుకోవాలి. మరియు మనము అలా చేసినప్పుడు, మనము భూమి మీద దేవుని రాజ్యమును వ్యాపింపజేసి, ఆయనకు మహిమను ఘనతను తీసుకొని వస్తాము.

ఇప్పటి వరకు మనము సాంస్కృతిక ఆజ్ఞను మరియు సృష్టి శాసనములైన వివాహము మరియు ప్రయాసముతో దాని సంబంధమును వివరించాము కాబట్టి, ఇప్పుడు దేవుని రాజ్యములోని పలు చారిత్రిక కాలములలో సాంస్కృతిక ఆజ్ఞ యొక్క పలు అనువర్తనములను చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## అనువర్తనములు

మనము ఇంతకు ముందు చూసినట్లు, మానవాళి పాపములోనికి పతనమగుటకు ముందు సాంస్కృతిక ఆజ్ఞ ఇవ్వబడింది. ఆ సమయమందు, దేవుడు తన ప్రజలతో సమాధానము కలిగియుండేవాడు. మరియు మానవ సమాజములో అప్పుడు పాపము లేదు కాబట్టి, సాంస్కృతిక ఆజ్ఞ యొక్క లక్ష్యము ముఖ్యముగా దేవుని రాజ్యములో పౌరులను వృద్ధి చేయుట ద్వారా మరియు మానవ సమాజములను రూపొందించుటకు ప్రాకృతిక లోకమును తిరిగి క్రమపరచుట ద్వారా కేవలం దేవుని రాజ్యమును వ్యాపింపజేయుట మరియు అభివృద్ధి చేయుట అయ్యుండేది. ఈ భావనలో, సాంస్కృతిక ఆజ్ఞ వాస్తవానికి విమోచన లేక పునరుద్ధరణ ఆజ్ఞ మాత్రమేగాక ఒక సులువైన సృజనాత్మక ఆజ్ఞ అయ్యున్నది; వివాహము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ద్వారా మానవులు ఎక్కువమంది ప్రజలను ఉత్పత్తి చేయవలసియుండినది, మరియు ప్రయాసము ద్వారా క్రమబద్ధమైన సమాజములను సృజించవలసియుండినది.

అయితే మానవాళి పాపములోనికి పడిపోవుట వలన, మానవ సంస్కృతి భ్రష్టమైపోయింది, మరియు పాపము వలన దేవుడు మానవాళిని శపించాడు. ఇతర విషయములతో పాటుగా, ఈ భ్రష్టత్వము మరియు శాపము వివాహము మరియు ప్రయాసముకు కూడా అనువర్తించబడినవి.

వివాహము విషయములో, ఆది. 3:16లో దేవుడు హవ్వను ఈ విధంగా శపించాడు:

> నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను; ... నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను ఏలు[ను] (ఆది. 3:16).

హవ్వ పొందిన శాపము పునరుత్పత్తికి అనువర్తించబడింది, ఇప్పుడు ఆమె ఎంతో వేదనతో ప్రసవిస్తుంది, మరియు వివాహముకు కూడా అనువర్తించబడింది, ఇప్పుడు వివాహము సంఘర్షణలతో వివాదములతో నిండియుంటుంది.

ఆది. 3:17, 19లో ఈ మాటల ద్వారా దేవుడు ఆదామును శపించాడు:

> నీ నిమిత్తము నేల శపింపబడియున్నది; ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు; ... నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు (ఆది. 3:17, 19).

ఈ విధంగా నేల శపించబడుటకు ముందు, నేల మానవ ప్రయాసముకు సులువుగా ఫలములనిచ్చేది. ఈ శాపము వలన భూమిని లోపరచుకొనుటకు మరియు భౌగోళికముగా దేవుని రాజ్యమును వ్యాపింపజేయుటకు మానవాళికి ఇవ్వబడిన బాధ్యతను చేరుకొనుట మనకు కష్టమైయ్యింది.

మానవాళి చరిత్ర యందంతటా పాపములో కొనసాగింది కాబట్టి, ఏ మానవ సమాజము కూడా భూమి మీద రాజ్యమును సరియైన రీతిలో వ్యక్తపరచలేదు. ఆయితే ఇప్పటికీ మనము దేవుని రాజ్యమును భూదిగంతముల వరకు వ్యాపింపజేయుటకు వివాహము చేసుకొని, బిడ్డలను కని, ప్రయాసపడవలసిన బాధ్యతను సాంస్కృతిక ఆజ్ఞ మనకు ఇస్తుంది. కాబట్టి, ప్రపంచములోని భ్రష్టత్వము వెలుగులో సాంస్కృతిక ఆజ్ఞను మనము ఎలా అర్థము చేసుకోవాలి?

సాంస్కృతిక ఆజ్ఞకు ఇప్పుడు విస్తరించబడిన అనువర్తనము ఉన్నది అనునది దీనికి జవాబైయున్నది. భూమి మీద ఆయన ప్రజలు నివసించుటకు యోగ్యముగా ఉండునట్లు లోకమంతటిని దేవుని రాజ్యముగా మార్చుట సాంస్కృతిక ఆజ్ఞ యొక్క లక్ష్యమైయున్నది. పతనమునకు ముందు, క్రొత్త సమాజములను మరియు సంస్కృతులను కట్టుట ద్వారా సులువుగా ఇది సాధించుట జరిగేది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కాని ఇప్పుడు ఈ పని కఠినమైపోయింది. మనము భూమిని దేవుని నమ్మకమైన ప్రజలతో నింపుట మాత్రమే కాదుగాని, మన సంస్కృతులలో నుండి పాపమును కడుగుట ద్వారా పతనమైన మానవ సమాజమును మనము పునరుద్ధరించి మరియు విమోచించవలసిన అవసరత కూడా ఉన్నది. మరియు వాస్తవానికి, మానవాళి పాపములోనికి పడిపోయిన వెంటనే పునరుద్ధరణ మరియు విమోచన మీద ఉద్ఘాటనను బైబిలు స్పష్టము చేస్తుంది. ఉదాహరణకు, ఏదెను తోటలో దేవుడు సర్పమును శపించినప్పుడు, ఆయన మానవ జాతికి విమోచన నిరీక్షణను కూడా ఇచ్చాడు. మత్తయి 3:15లో ఆయన మాటలను వినండి:

> మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను (ఆది. 3:15).

పతనము తరువాత ఇవ్వబడిన శాపములన్నిటి మధ్య, దేవుడు *ప్రోటోఇవాన్గెలియోన్* ను లేక “మొదటి సువార్త”ను కూడా ఇస్తూ, తన సృష్టిని పాపము మరియు శాపములో విడిచిపెట్టను అని సూచించాడు.

కాబట్టి, వివాహము మరియు ప్రయాసము రెంటిలో విమోచన గుణములు ఉన్నాయని మనము చూస్తాము. వివాహము మరియు పునరుత్పత్తి, ఎంత బాధాకరముగాను వివాదములతో కూడినవిగాను అయినా, తుదకు లోక రక్షకుని ఉత్పత్తి చేశాయి. మరియు ప్రయాసము, ఎంత కఠినమైనదైనప్పటికీ, రానున్న విమోచకుని ఉత్పత్తి చేయుటకు కావలసినంత కాలము పాటు మానవ జాతిని కొనసాగించింది. మరియు ఈ పద్ధతి చరిత్రయందంతటా కొనసాగి, తుదకు సర్వలోకము యొక్క పునరుద్ధరణకు కారణమైయ్యింది.

ఉదాహరణకు, ఆదికాండము 9లో, నోవహు దినములలో కలిగిన జలప్రళయం తరువాత, భూమిని నిండించమనిన ఆజ్ఞను దేవుడు పునరావృతం చేశాడు. మరియు మానవజాతి దానిని మరొకసారి లోపరచుకొనుటకుగాను లోకమును కొనసాగిస్తాను అని ఆయన వాగ్దానము చేశాడు.

మరియు నోవహు దినములలో సాంస్కృతిక ఆజ్ఞను మరియు సృష్టి శాసనములను దేవుడు లోకమునకు అనువర్తించుచుండగా, అది పునరుద్ధరణ మరియు విమోచన కార్యమైయుండినది అను విషయమును గమనించండి. దేవుడు అప్పుడే సంపూర్ణ పాపభరితమైన లోకమును నాశనము చేశాడు, మరియు తరువాత దానిని పునర్నిర్మించి, నాశనమైన పాపపు సంస్కృతులను నీతిగల, దైవికమైన ప్రజలతో నింపి, ప్రభువునకు విధేయత చూపి ఆయన ఘనపరచు మానవులతో భూమిని నింపుట నోవహు బాధ్యత అయ్యుండినది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అదే విధముగా, ఆదికాండము 15, 17 మరియు 22లో, అబ్రాహామునకు లెక్కకుమించినంతమంది వారసులు కలుగుతారని, వారు వాగ్దాన దేశమును మాత్రమేగాక, తుదకు భూమియంతటిని పాలిస్తారు అని దేవుడు వాగ్దానము చేశాడు.

అయితే దీనిలో విమోచన కోణము కూడా ఉన్నది. అబ్రాహాము వాగ్దాన దేశములో ఉనికిలో ఉన్న అన్య సంస్కృతులను అధిగమించి, వాటిని దేవుని రాజ్యముతో భర్తీ చేయవలసియుండినది. మరియు తన వారసులు తుదకు ఈ స్వాధీనపరచుకొను ప్రక్రియను భూదిగంతముల వరకు వ్యాపింపజేయవలసియుండినది.

మరియు నోవహు మరియు అబ్రాహాము విషయములో జరిగినది బైబిలు అంతటా కొనసాగింది. ఉదాహరణకు, ద్వితీ. 28లో మోషే దినములలో దేవుడు ఇవే అబ్రాహాము వాగ్దానములను నిర్ధారించాడు. మరియు 89వ కీర్తనలో అవి దావీదు మరియు అతని వారసులకు నిర్ధారించబడినవి.

ప్రకటన 11:15లో మనము చదివినట్లు, యేసు తుదకు భూమి అంతటిని పాలిస్తాడు, మరియు దేవుని రాజ్యమును భూదిగంతముల వరకు వ్యాపింపజేస్తాడు. మరియు యేసు ఈ విధంగా చేసినప్పుడు, ఆయన తన విరోధులను ఓడించుట ద్వారా మరియు విశ్వాసులను పూర్తిగా విమోచించి పునరుద్ధరించుట ద్వారా లోకము మరియు మానవ జాతి రెంటిని పరిపూర్ణము చేస్తాడు అని హెబ్రీ. 10:12-14 సూచిస్తుంది.

అంతేగాక, క్రీస్తు తన రాజ్యములోనికి వచ్చినప్పుడు, ఆయన సంఘముతో వివాహము చేసుకుంటాడు అని ఎఫెసీ. 5:25-27 మనకు బోధిస్తుంది. మరియు హెబ్రీ. 2:13 ప్రకారం, ప్రతి విశ్వాసి ఆయన బిడ్డ అయ్యున్నాడు కాబట్టి క్రీస్తు అనేకమంది పిల్లలను కలిగియుంటాడు.

మనము చూచిన విధముగా, సాంస్కృతిక ఆజ్ఞ తన రాజ్యము కొరకు దేవుడు కలిగియున్న పథకమును వ్యక్తపరుస్తుంది. అయితే మానవ పతనము మొదలుకొని, ఈ పథకమును అమలుచేయుటలో సుదీర్ఘమైన మరియు కఠినమైన విమోచన మరియు పునరుద్ధరణ ప్రక్రియ భాగమైయున్నది. అంతేగాక, వివాహము మరియు ప్రయాసము వంటివాటి ద్వారా, దేవుడు ఇప్పటికీ సాంస్కృతిక ఆజ్ఞను నెరవేర్చుటకు మానవాళిని ఉపయోగించుకొనుచున్నాడు. అవును, క్రీస్తు మహిమలో తిరిగివచ్చునంత వరకు ఆయన రాజ్యము పూర్తి చేయబడదు. కాని ఆ దినము వచ్చినప్పుడు, లోకమంతా దేవుడు ఎల్లప్పుడూ ఉద్దేశించిన పరదైసుగా మారిపోతుంది.

సాంస్కృతిక ఆజ్ఞను గూర్చిన ఈ మౌలిక అవగాహనను మనస్సులో ఉంచుకొని, తన రాజ్యము కొరకు దేవుని పథకములో గొప్ప ఆజ్ఞ యొక్క భూమికను చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# గొప్ప ఆజ్ఞ

గొప్ప ఆజ్ఞను గూర్చిన మన సంభాషణ మూడు భాగములుగా విభాగించబడుతుంది: మొదటిగా, గొప్ప ఆజ్ఞ యొక్క నిర్వచనమును మనము ఇద్దాము. రెండవదిగా, గొప్ప ఆజ్ఞ యొక్క పరిణామాలను మనము వివరిద్దాము. మరియు మూడవదిగా, గొప్ప ఆజ్ఞ మరియు సాంస్కృతిక ఆజ్ఞ మధ్య ఉన్న అనుబంధమును మనము విశదీకరిద్దాము. గొప్ప ఆజ్ఞ యొక్క నిర్వచనముతో ఆరంభిద్దాము.

## నిర్వచనం

గొప్ప ఆజ్ఞ తన అధికారిక ప్రతినిధులుగా క్రీస్తు పదకొండు మంది నమ్మకమైన అపొస్తలులను నియమించుట మరియు దేవుని రాజ్యమును సర్వలోకమునకు వ్యాపింపజేయమని ఆయన వారికి ఇచ్చిన ఆదేశము అయ్యున్నది. ఈ ఆజ్ఞను సాధారణముగా "గొప్ప" అని పిలుస్తారు ఎందుకంటే, అది కేవలం అపొస్తలుల కొరకు మాత్రమేగాక వారు కట్టిన సంఘము కొరకు కూడా ఇవ్వబడిన ముఖ్యమైన బాధ్యతను వివరిస్తుంది.

గొప్ప ఆజ్ఞను మనము మత్తయి 28:18-20లో చదువుతాము, అక్కడ ప్రభువు పదకొండుమందితో పలికిన ఈ మాటలను మనము చదువుతాము:

> ఆకాశమందును భూమిమీదను సర్వాధికారము నాకియ్యబడినది కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను (మత్తయి 28:19-20).

గొప్ప ఆజ్ఞలో మూడు ప్రధానమైన అంశములు ఉన్నాయి: మొదటిది, తన రాజ్యమును కట్టుటకు తాను అధికారమును కలిగియున్నానని యేసు చేసిన వ్యాఖ్య, మరియు ఆ పనిని చేయుటకు అపొస్తలులను ఆదేశించుట; రెండవది, తన రాజ్యమును కట్టమని ఉపదేశిస్తూ మరియు అధికారమునిస్తూ యేసు అపొస్తలులకు ఇచ్చిన ఆజ్ఞ; మరియు మూడవది, ఈ పనిలో అపొస్తలులను బలపరచి, వీరిని భద్రపరుస్తానని యేసు ఇచ్చిన నిశ్చయత.

గొప్ప ఆజ్ఞ కేవలం అపొస్తలులకు మాత్రమే ఇవ్వబడినప్పటికీ, వారు ఆరంభించిన పనిని కొనసాగించు బాధ్యతను గొప్ప ఆజ్ఞ సంఘమునకు కూడా ఇస్తుంది. ఎందుకంటే, సమస్త దేశముల ప్రజలను శిష్యులనుగా చేయమని యేసు అపొస్తలులను ఆజ్ఞాపించాడు — ఇది కేవలం కొంతమంది మాత్రమే చేయలేని చాలా పెద్ద



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

పని అయ్యియున్నది. వారితో యుగసమాప్తి వరకు ఉందునని కూడా ఆయన వాగ్దానము చేశాడు, మరియు తాను తిరిగివచ్చినప్పుడు ఈ పనిని పూర్తి చేస్తానని సూచించాడు. ఈ పనిని చేయుటకు సంఘమును స్థాపించుట ద్వారా అపొస్తలులు గొప్ప ఆజ్ఞను ముందుకు కొనసాగించాలని యేసు ఎల్లప్పుడూ ఉద్దేశించాడు అని ఈ వివరములు సూచిస్తాయి.

ఇప్పటి వరకు మనము గొప్ప ఆజ్ఞను నిర్వచించాము కాబట్టి, ఇప్పుడు మనము దాని అంతర్భావముల వైపుకు మన దృష్టిని తిప్పాలి. ఈ విభాగములో, గొప్ప ఆజ్ఞ వెలుగులో సంఘము కలిగియున్న బాధ్యతలను మనము పరిగణిద్దాము.

## అంతర్భావములు

సులువైన పదములలో చెబితే, అపొస్తలులు ఆరంభించిన రాజ్య పథకమును కొనసాగించుట సంఘము యొక్క బాధ్యత అయ్యియున్నది. ఈ బాధ్యతలు గొప్ప ఆజ్ఞలోని రెండవ ప్రాముఖ్యమైన విషయములో క్రోడీకరించబడినవి: అపొస్తలులకు ఇవ్వబడిన ఆదేశము. ఈ ఆదేశమును మనము మత్తయి 28:19-20లో చూడవచ్చు, మరియు అక్కడ ఈ క్రింది హెచ్చరికలు ఉన్నాయి:

> కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి (మత్తయి 28:19-20).

ప్రతి దేశములో ఉన్న ప్రజలను శిష్యులుగా చేయమని మాత్రమే యేసు హెచ్చరించలేదుగాని, ఆ దేశములే దేవుని రాజ్యములో భాగమైయుండునట్లు దానిని వ్యాపింపజేయమని కూడా హెచ్చరించాడు. మరొక మాటలో, భౌగోళికమైన మరియు సంఖ్యాపరమైన వ్యాప్తి కొరకు ఆయన ఎదురుచూశాడు.

లోకములో ఉన్న ప్రతి ఒక్కరికి సువార్త ప్రకటించుట, విశ్వాసులను మరియు వారి కుటుంబములను సంఘములోనికి తీసుకొని వచ్చుట, వారికి బాప్తిస్మమిచ్చుట, మరియు యేసు ఆజ్ఞాపించిన ప్రతి విషయమును వారికి బోధించుట సంఘము యొక్క బాధ్యత అయ్యుండినది. ప్రతి యుగములోను, సర్వలోకమును దేవుని రాజ్యములోనికి తీసుకొని వచ్చుటకు మనము పని చెయ్యాలి.

గొప్ప ఆజ్ఞను నిర్వచించి, సంఘము కొరకు దాని అంతర్భావములను పరిచయం చేశాము కాబట్టి, ఇప్పుడు మన చివరి అంశమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము: సాంస్కృతిక ఆజ్ఞ మరియు గొప్ప ఆజ్ఞకు మధ్య ఉన్న అనుబంధము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## సాంస్కృతిక ఆజ్ఞ

సాంస్కృతిక ఆజ్ఞ మరియు గొప్ప ఆజ్ఞకు మధ్య ఉన్న అనుబంధములోని మూడు విషయములను మనము పరిగణిద్దాము: వాటి మధ్య ఉన్న పోలికలు, వాటి మధ్య ఉన్న భిన్నత్వములు, మరియు ప్రతిదాని మీద మనము ఉంచవలసిన ప్రాధాన్యతలు. మొదటిగా, సాంస్కృతిక ఆజ్ఞ మరియు గొప్ప ఆజ్ఞ మధ్య ఉన్న పోలికలను మనము విశదీకరిద్దాము.

సాంస్కృతిక ఆజ్ఞ మరియు గొప్ప ఆజ్ఞ మధ్య ఉన్న పోలికలు చాలా దూరము వరకున్నాయి. ఉదాహరణకు, దేవుని రాజ్యమును కట్టుటకు మరియు దీనిని మన జీవితములో ప్రాథమిక లక్ష్యముగా చేసుకొనుటకు ఈ రెండు మానవులను బాధ్యులనుగా చేస్తాయి. మరియు ఈ రాజ్య నిర్మాణములో భాగముగా, వైవాహిక జీవితములో బిడ్డలను కనుట ద్వారా లేక సువార్త ప్రకటన ద్వారా మనము భూమిని నింపాలని ఈ రెండు కోరతాయి. మరియు సమాజములను కట్టుట ద్వారా లేక దేశములను శిష్యులనుగా చేయుట ద్వారా మనము భూమిని లోపరచుకోవాలని రెండూ కోరతాయి.

గొప్ప ఆజ్ఞ ఆయన తిరుగివచ్చు వరకు సాంస్కృతిక ఆజ్ఞను క్రీస్తు అనువర్తించుట అని చెప్పుట ద్వారా మనము ఈ పోలికలను క్రోడీకరించవచ్చు. క్రీస్తు యొక్క భూలోక పరిచర్య కాలము నుండి, గొప్ప ఆజ్ఞ సాంస్కృతిక ఆజ్ఞను అనువర్తించుటకు ఒక ప్రాముఖ్యమైన మార్గముగా ఉండినది మరియు కొనసాగుతుంది, మరియు సంఘము దీనిని అనుసరించ బాధ్యత కలిగియున్నది.

ఈ పోలికలతో పాటుగా, సాంస్కృతిక ఆజ్ఞ మరియు గొప్ప ఆజ్ఞకు మధ్య ఉన్న కొన్ని భిన్నత్వములను కూడా మనము పరిగణించాలి.

సాంస్కృతిక ఆజ్ఞ మరియు గొప్ప ఆజ్ఞకు మధ్య ఉన్న ఒక ప్రాముఖ్యమైన భిన్నత్వము ఏమనగా, సాంస్కృతిక ఆజ్ఞ ప్రతి యుగమునకు చెందినదిగాని, గొప్ప ఆజ్ఞ క్రీస్తు రాకకు ముందు సంఘము యొక్క ప్రత్యేకమైన పరిస్థితి మీద దృష్టిపెడుతుంది. సాంస్కృతిక ఆజ్ఞ సృష్టిలో ఇవ్వబడినది, మరియు ఆ కాలము మొదలుకొని దేవుని నివాసము కొరకు యోగ్యమైన పరదైసుగా లోకమును మార్చుట మానవాళి యొక్క బాధ్యత అయ్యుండినది.

దీనికి భిన్నముగా, యేసు భూలోక పరిచర్య ముగింపునకు వచ్చు వరకు గొప్ప ఆజ్ఞ ఇవ్వబడలేదు, మరియు అది ప్రత్యేకముగా రాజ్య చరిత్రలోని చివరి యుగములో దేవుని ప్రజల యొక్క ప్రాథమిక నైతిక బాధ్యతల మీద దృష్టిపెడుతుంది.

కాబట్టి, సాంస్కృతిక ఆజ్ఞ మన ప్రాథమిక బాధ్యత అయ్యుండగా, గొప్ప ఆజ్ఞ చరిత్రలోని ప్రస్తుత కాలములో ఆ బాధ్యత యొక్క ప్రాథమిక అనువర్తనము అయ్యున్నది.

మరొక ప్రాముఖ్యమైన భిన్నత్వము ఏమనగా, ఒకదానితో మరొకదానిని పోల్చి చూసినప్పుడు, సాంస్కృతిక ఆజ్ఞ విశాలమైన ఆజ్ఞ అయ్యున్నది, కాని గొప్ప ఆజ్ఞ సంకుచితమైన ఆజ్ఞ అయ్యున్నది.

మరిఎక్కువ మంది మానవులను ఉత్పత్తి చేయుటకు మానవాళి వివాహము చేసుకొని భౌతికమైన బిడ్డలను కనాలని సాంస్కృతిక ఆజ్ఞ కోరుతుంది. మరియు ఆయన రాజ్యములో నమ్మకమైన దేవుని స్వరూపములుగా ఉండు ఆత్మీయ పిల్లలను కూడా కనాలని అది కోరుతుంది. దీనికి భిన్నముగా, శిష్యులను చేయుట ద్వారా ఆత్మీయ బిడ్డలను కనుటను మాత్రమే గొప్ప ఆజ్ఞ ఉద్ఘాటిస్తుంది.

ప్రయాసము విషయములో కూడా ఇదే నిజమైయున్నది. సాంస్కృతిక ఆజ్ఞ లోకమందంతటా దేవుని రాజ్యమును స్థాపించు గురి కలిగియున్న విధముగానే, అది శిష్యులను చేయాలని కూడా కోరుతుంది. కాని మానవ సమాజములను కట్టుటకు మనము ప్రయాసపడాలని కూడా అది కోరుతుంది. దీనికి భిన్నముగా, శిష్యులను చేయుట కొరకు మాత్రమే మనము ప్రయాసపడాలని గొప్ప ఆజ్ఞ ఆశిస్తుంది. మానవ సమాజములను కట్టుటకు ఇవ్వబడిన విశేషమైన అవసరత దానిలో లేదు.

చివరిగా, సాంస్కృతిక ఆజ్ఞ మరియు గొప్ప ఆజ్ఞకు మధ్య ఉన్న పోలికలు మరియు భిన్నత్వములను మనము చూశాము కాబట్టి, ఇప్పుడు ప్రాధాన్యతలను చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

సంఘ చరిత్రలో చాలాసార్లు దేవుని గొప్ప ఆజ్ఞలలో దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి అను విషయముపై సంఘ క్రైస్తవులు అసమ్మతి వ్యక్తపరచారు. మానవ సంస్కృతిని కడుతూ వివాహము, పునరుత్పత్తి, మరియు ప్రయాసములో పాలుపంచుకొనుట ద్వారా క్రైస్తవులు సాంస్కృతిక ఆజ్ఞలోని అవసరతల మీద తమ జీవితములను వెచ్చించాలని కొందరు క్రైస్తవులు వాదించారు. సువార్త ప్రకటన మరియు బోధన ద్వారా శిష్యులను చేయమను సువార్త ఆజ్ఞ ఈ అవసరతలను అధిగమిస్తుంది అని ఇతరులు వాదించారు. ఈ ఉద్రిక్తత మనలో ప్రతి ఒక్కరి కొరకు ఒక ప్రాముఖ్యమైన ఆచరణాత్మక ప్రాముఖ్యతను కలిగియున్నది. మనము ఒక దిశ మీద దృష్టిపెట్టాలా లేక మరొక దిశ మీద దృష్టిపెట్టాలా? మానవ సంస్కృతులను కట్టుట సువార్త పరిచర్య కంటే ఎక్కువ ప్రాధాన్యతను పొందుకోవాలా? లేక సువార్త పరిచర్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలా?

ఒక భావనలో, సాంస్కృతిక ఆజ్ఞ ముందు వచ్చింది మరియు మానవాళి యొక్క అంతిమ లక్ష్యమును, అనగా స్వరలోకములో దేవుని రాజ్యము యొక్క సంపూర్ణ విజయమును వ్యక్తపరుస్తుంది అను విషయములలో అది గొప్ప ఆజ్ఞ కంటే ఎక్కువ ప్రాధాన్యతను కలిగియున్నది.

అయితే మరొక భావనలో, మన యుగములో ఏమి జరగవలసియున్నదో అను విషయము మీద దృష్టిపెట్టుట ద్వారా, గొప్ప ఆజ్ఞ సాంస్కృతిక ఆజ్ఞను ప్రస్తుత యుగమునకు అనువర్తించు విషయములో ప్రాధాన్యతను కలిగియున్నది. క్రీస్తు మహిమలో తిరిగివచ్చుట కొరకు మనము ఎదురుచూచుచుండగా, సువార్త ప్రకటన ద్వారా లోకములో ఉన్న స్త్రీ పురుషులను పాపపు బానిసత్వము నుండి విమోచించుట మనము కలిగియున్న ముఖ్యమైన ప్రాధాన్యతలలో ఒకటైయున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఫలితంగా, సాంస్కృతిక ఆజ్ఞలోని స్పష్టమైన ఆజ్ఞలు మరియు గొప్ప ఆజ్ఞ ఉద్రిక్తతలో ఉన్నట్లు కనిపించు సందర్భములు ఉంటాయి. ఈ ఉద్రిక్తతను మనము అనుభవించినప్పుడు, గొప్ప ఆజ్ఞలోని ప్రాధాన్యతలకు విశేషమైన ఆసక్తిని చూపునట్లు మనము ఎల్లప్పుడూ జాగ్రత్తపడాలి. వివాహము మరియు ప్రయాసమును గూర్చి సాంస్కృతిక ఆజ్ఞ ఇచ్చిన ఆదేశములు మరియు సువార్త ప్రకటించుట మరియు శిష్యులను చేయుటను గూర్చి గొప్ప ఆజ్ఞ ఇచ్చిన ఆదేశముల మధ్య ఉద్రిక్తతను మన జీవితములలో మనము కనుగొనునప్పుడు, మనము సాంస్కృతిక ఆజ్ఞను గొప్ప ఆజ్ఞ యొక్క వెలుగులో విశ్లేషించాలి. గొప్ప ఆజ్ఞ యొక్క కథనములు మన సమయము కొరకు సాంస్కృతిక ఆజ్ఞ యొక్క నిర్ణాయక వ్యాఖ్యానములు మరియు అనువర్తనములు అయ్యున్నవి అని మనము అర్థము చేసుకోవాలి. ఈ భావనలో, ఆధునిక అనువర్తనము విషయములో గొప్ప ఆజ్ఞకు మనము కొంత ప్రాధాన్యత ఇవ్వాలి.

1 కొరింథీ. 9:15-23లో పౌలు వివాహము చేసుకొనుటకు తనకున్న హక్కును విడిచిపెట్టుటను గూర్చి, తాను పడు ప్రయాస కొరకు జీతము పొందుటను గూర్చి మాట్లాడాడు. అక్కడ అతడు పలికిన మాటలను వినండి:

> నేనైతే వీటిలో దేనినైనను వినియోగించుకొనలేదు... ఏ విధముచేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్నివిధముల వాడనైయున్నాను. మరియు నేను సువార్తలో వారితో పాలివాడనగుటకై దానికొరకే సమస్తమును చేయుచున్నాను (1 కొరింథీ. 9:15-23).

ముగింపులో, సాంస్కృతిక ఆజ్ఞ దేవుడు తన రాజ్యము కొరకు కలిగియున్న స్పష్టమైన పథకము అయ్యున్నది. సర్వసృష్టిలో ఆయన రాజ్యమును వ్యాపింపజేసి, ఆయన రాజ్యమును నమ్మకమైన పౌరులతో నింపుట ఆయన అంతిమ లక్ష్యమైయున్నది. మరియు ఈ లక్ష్యమును చేధించుటకు మాధ్యమముగా ఆయన వివాహము మరియు ప్రయాసము వంటి సృష్టి శాసనములను స్థాపించాడు.

అయితే మానవాళి పాపములోనికి పడిపోవుట మనము ఈ లక్ష్యమును నెరవేర్చుటను అసాధ్యము చేసింది. కాబట్టి, మనము లోకమును పునరుద్ధరించుటకుగాను మరియు దానిని పరిపూర్ణమైన రాజ్యముగా మార్చుటకుగాను దేవుడు మానవ జాతినంతటిని విమోచించుట ఆరంభించాడు. మరియు ఈ విమోచన మరియు పునరుద్ధరణ కొరకు దేవుడు ఇచ్చిన ప్రాథమిక మాధ్యమాలు ఆయన గొప్ప ఆజ్ఞలో ఆజ్ఞాపించిన సువార్త ప్రకటన మరియు శిష్యులను చేయుట అయ్యున్నవి.

కాబట్టి, గొప్ప ఆజ్ఞ ఈ ప్రస్తుత యుగము కొరకు సాంస్కృతిక ఆజ్ఞ యొక్క నిర్ణాయక అనువర్తనము అయ్యున్నది మరియు ఈ ప్రస్తుత యుగములో దేవుని రాజ్యము యొక్క అంతిమ దశలు ఆరంభమైయ్యాయిగాని, ఇంకా నెరవేర్పులోనికి రాలేదు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ముగింపు

ఈ పాఠములో, దేవుని రాజ్యము క్రైస్తవ నీతిశాస్త్రము యొక్క అంతిమ లక్ష్యమైయున్నది అని మనము చూశాము. వాటి ప్రాముఖ్యత, వాటిలోని భాగములు మరియు వాటి యొక్క పురోగమనములతో సహా దేవుని రాజ్యము యొక్క పరిస్థితులను మనము పరిగణించాము. మన రెండింతల ముఖ్య అంతమును చూచుట ద్వారా, మన దేవుని రాజ్య అనుభవమును మనము చర్చించాము. సాంస్కృతిక ఆజ్ఞ మరియు గొప్ప ఆజ్ఞ రెంటిలో తెలియజేయబడిన విధముగా రాజ్యము కొరకు పథకమును మనము చూశాము.

రాజ్యము యొక్క సఫలత తన సృష్టి కొరకు దేవుడు కలిగియున్న అంతిమ లక్ష్యమైయున్నది. కాబట్టి, అది మన అంతిమ లక్ష్యమైయుండాలి. వాస్తవానికి, మన ఆలోచనలు, మాటలు మరియు క్రియలలో ప్రతి ఒక్కటి ఏదో ఒక విధముగా దేవుని రాజ్యమును కట్టుటకు తోడ్పడాలి. అవి అలా చేసినంత వరకు, దేవుడు వాటిని ఆమోదించి దీవిస్తాడు, కాబట్టి వాటిని మనము నైతికముగా మంచివి అని సరిగానే పిలువవచ్చు. మరియు అవి రాజ్య లక్ష్యము నుండి తప్పిపోతే, దేవుడు వాటిని ఖండిస్తాడు మరియు వాటిని సరిగానే చెడ్డవి అని పిలువవచ్చు. నైతిక తీర్పులను చేయుటకు మనము సిద్ధపడు ప్రతిసారి, మన నిర్ణయములు దేవుని రాజ్యమును ప్రభావితము చేయు విధానములను మనము పరిగణలోనికి తీసుకోవాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.